


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 8+16 వెల: 6.50





రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్ సమ్మర్ ఎడిషన్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# మా పోటీ ప్రపంచంతోనే

>> ముచ్చర్లలో ఫోర్త్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఫోర్త్ సిటీలో కాగ్నిజెంట్ భాగస్వామ్యం ఉండాలని, హైదరాబాద్‌లో కాగ్నిజెంట్‌లో ఉద్యోగుల సంఖ్య లక్షకు పెరగాలన్నారు. ఇందుకోసం ఈ సంస్థకు ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామన్నారు. పది రోజుల అమెరికా,దక్షిణ కొరియా పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చానని తెలిపారు. రూ.31,500 కోట్ల పెట్టుబడులు సాధనతో సంస్థలు ఏర్పాటు ద్వారా 30,750 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రాబోయే 2 నెలల్లో మరిన్ని ఒప్పందాలు జరుగుతాయని, ఒప్పందాలు పూర్తి చేయడానికి ఇన్వెస్ట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. రెండో రింగ్ రోడ్డు ప్రాంతంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేస్తామని, రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా సెమీ అర్బన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు పరిధి గ్రామాలను ఆనుకొని ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఈరోజు హైదరాబాద్ గురించే మాట్లాడుతున్నారని, మేము చాలా నగరాలలో పర్యటించామని,ఎక్కడికి వెళ్లినా హైదరాబాద్ నగర అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నగర అభివృద్ధి కేవలం గత దశాబ్దకాలంలోనే జరిగిందని 3-4 దశాబ్దాల కాలంగా ఈ నగరం అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఇందుకు కాగ్నిజెంట్ ఉదాహరణ అన్నారు. ఇందుకు 1992లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి సైబరాబాద్‌లో ఐటీ పార్క్ డెవలప్‌మెంట్ కోసం పునాది రాయి వేశారన్నారు. మేము ఐటీని డెవలప్‌మెంట్ చేశామని, ఒక విజన్‌తో ముందుకు వెళ్తున్నా మన్నారు. ఐటిలో ఎఐని స్వాగతించామని,స్కిల్ ఉంటేనే యువతకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. తమ నెట్‌వర్క్‌లో హైదరాబాద్ కీలకమైన హబ్ అని కాగ్నిజెంట్ ఈవీపీ,కాగ్నిజెంట్ అమెరికాస్‌ప్రెసిడెంట్ సూర్యగుమ్మిడి తెలిపారు. కాగ్నిజెంట్ నూతన ప్రాంగణం ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడుతూ 2002 నుంచి కాగ్నిజెంట్ అభివృద్ధిలో కీలకమైన హైదరాబాద్‌లో నూతన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కేంద్రాన్ని ప్రారంభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కాగ్నిజెంట్‌కు 3.46 లక్షల మంది ఉద్యోగులు ఉంటే అందులో భారతదేశంలో 2.40లక్షల మంది, వారిలో 57వేల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని వెల్లడించారు. ఇందులో 39శాతం మంది మహిళలేనని తెలిపారు.అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో తమది వ్యూహాత్మకమైన పెట్టుబడి అని, స్థానికంగా ప్రతిభావంతమైన యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు జూడాల పిలుపు

>> వసతులు లేవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి ప్రత్యేక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వార్డులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. ఎమర్జెన్సీ సేవలు మినహా వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు స్పందించే వరకూ తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ వైద్యులు నో సేఫ్టీ నో డ్యూటీ, జస్టిస్ డిలేడ్ జస్టిస్ డీమ్డ్, హియర్ ఈజ్ ఎ డెత్, సేఫ్టీ ఇన్ వర్క్ ప్లేస్ పేరుతో రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. కాగా, జూడాల నిరసన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉండగా, ఇదే సమయంలో గాంధీ హాస్పిటల్‌కు రోగిని పరామర్శించేందుకు గాంధీ హాస్పిటల్‌కు వచ్చిన మంత్రి సీతక్క జూనియర్ వైద్యులు చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై దాడి, హత్య చేయడం దారుణమనీ, ఈ ఘటన తనను షాక్‌కు గురి చేసిందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణమాసం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.10.27,
జ్యేష్ఠ మ.12.52,
వర్జ్యం రా.8.49-10.24,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.18-4.09
శుభసమయం : ఉ.7.40-8.30, సా.4.30-5.15
రాహుకాలం - మ.1.30-3.00

## వారఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం :** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంది. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. శుభవార్తలు.

**మకరం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**మీనం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కొత్త దరఖాస్తులకు ఉచిత కరెంట్

>> సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీని వేయాలని సూచించారు. ఈ కమిటీ ఆయా సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారానికి అవసరమైన సిఫార్సులతో నివేదికను సమర్పించాలని, దానిపై జెన్కో సిఎండి చర్యలు తీసుకుంటారని చెప్పారు. కాగా భద్రాద్రి యూనిట్ 1లో మరమ్మతుల విషయంలో టెక్నికల్ కమిటీ పరిశీలిస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్ణయాల అమలుకు సంబంధించి విధిగా ప్రభుత్వానికి నివేదించాలని స్పష్టం చేశారు. ఇటువంటి నిర్ణయాలను అమలు చేసేందుకు సిఎండిలు తప్పనిసరిగా ఇంధన సెక్రటరీని సంప్రదించాలని తేల్చిచెప్పారు. కాగా జల విద్యుత్ కేంద్రాల్లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. వీటిలో 113 స్టేషన్లు పోను, మిగిలిన వాటికి స్థలాలు కేటాయించాల్సి ఉందన్నారు. అలాగే కాళేశ్వరం తదితర ఎత్తిపోతల పథకాలకు వినియోగించే విద్యుత్ వివరాలను సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, డిస్కంల సిఎండిలు ముషారఫ్ అలీ, వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్‌సింఘ్వీ

>> అభిషేక్‌సింఘ్వీ పేరుతో తెరదించారు. అభిషేక్ మను సింఘ్వీ 2006లో రాజస్థాన్ పశ్చిమ బెంగాల్‌నుంచి కాంగ్రెస్‌పార్టీ తరుపున రాజ్యసభ సభ్యుడిగున్నారు.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, త్రిపుర రాష్ట్రాల ఔత్సాహికులు నామినేషన్ వేసేందుకు 26తేదీ తుది గడువు, బీహార్, ఒడిశా,హర్యానా, రాజస్థాన్ తెలంగాణ నుంచి పోటీలో ఉండే అభ్యర్థులు ఈనెల21న నామినేషన్ దాఖలు చేయడానికి తుది గడువు ఉంది.
ఐతే నామినేషన్ వేసి పోటీకి సిద్దంలేని వారు 27న నామిషన్లు ఉపసంహరించుకోవడానికి అవకాశం కల్పిస్తూ షెడ్యూల్ విడుదల చేశారు.సెప్టెంబర్ 3న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తొమ్మిది రాష్ట్రాలలోని 12 రాజ్యసభ ఎంపి స్థానాలకు పోలింగ్ జరుగతుంది అదేరోజు ఐదుగంటలకు ఓట్లు లెక్కిస్తారు.

## కొత్త సంస్కరణలతో కొంగ్రొత్త భారతం

>> తెలిపి తన సందేశం ఇచ్చారు. ఆర్థికరంగాన్ని మరింత బలోపేతంచేయడం, పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దడం వంటి అంశాలు భారత్‌ను మరింతగా అభివృద్ధివైపు నడిపిస్తాయన్నారు. సమ్మిళిత కృషి సాధనతో ధృఢమైన లక్ష్యాలను సాధించేందుకు భారత్ వడివడిగా అడుగులువేస్తోందని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు.న్యాయం సమానత్వం, స్వేఛ్ఛ సౌభ్రాతృత్వం అంశాల ఆధారంగా ప్రపంచ వేదికపై గర్వించే స్థాయికి మనం ఎదిగామని రాష్ట్రపతి అన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రధాని మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశమని, ఎస్సీఎస్టీ అణగారిన వర్గాల సంక్షేమంకోసం అనేక అద్భుత కార్యాచరణలను అమలుచేస్తున్నదని ఆమె అన్నారు. సమ్మిళిత స్ఫూర్తి అనేది మన సామాజిక జీవితంలోని అన్ని అంశాల్లోను విస్తరించి ఉంటుందని, మన వైవిధ్యం, బహుళత్వంతోనే మనం కలిసికట్టు దేశంగా ముందుకు వెళతామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ తిల్కా మంజి, బిర్సా ముండా, లక్ష్మణ్‌నాయక్, ఫులో ఝనో తదితరులు చేసిన నిరుపమాన త్యాగాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భగవాన్ బిర్సాముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంతిని ఘనంగా నిర్వహించుకోనున్నట్లు రాష్ట్రపతి వెల్లడించారు. సమరయోధులకు నివాళిగా కొత్తక్రిమినల్‌చట్టాలను ప్రభుత్వం అమలుకు తెచినచందన్నారు. గడచిన కొన్నేళ్లుగా మౌలికవనరుల రంగంలో ఎంతో పురోగతిసాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు నౌకాశ్రయాలతో సహా అన్ని రంగాల్లో మౌలికవసతుల కల్పన కొత్త పుంతలు తొక్కిందన్నారు. నిరుద్యోగ యువతకోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ పథకం ఎంతోమేలుచేస్తున్నదని, దేశంలో కోటిమందికిపైగా యువతకు అభ్యాసపూర్వక అనుభవం, నైపుణ్యాభివృద్ధికి ఈ స్కీం ఎంతో మంచిదని అన్నారు. ప్రధాన మంత్రి ఐదుపథకాల ప్యాకేజితో ఐదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. మహిళా సాధికారతకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలుప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషిచేస్తోందని అన్నారు. దారిద్ర్య నిర్మూలనకోసం ప్రధానమంద్రి గరీబ్ కల్యాణ్‌యోజనద్వారా సుమారు 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందుతోందని, దీనివల్ల 25కోట్లమందికిపైగా పేదరికంనుంచి బయటపడ్డారని, తిరిగి మళ్లీ ఆకుటుంబాలు పేదరికంలోకి వెళ్లకుండా ప్రభుత్వం వారికి సంక్షేమ కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోడీప్రభుత్వం ఎస్సీఎస్టీ సంక్షేమానికి, అణగారిన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. రైతులకోసం ఎన్నడూలేనంతగా సంక్షేమం అమలవుతోందని కిసాన్ క్రెడిట్‌కార్డులు, పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి వంటివి ఇందులోభాగమేనన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ అధికారులు,భద్రతా సిబ్బంది కృషి అనిర్వచనీయమని రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో అభినందించారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా నడుస్తున్న భారత్‌కు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందేందుకు అన్నివనరులు ఉన్నాయని, అందుకు సమర్థవంతమైన ప్రభుత్వం కృషి తోడవుతున్నదన్నారు.



న్యూఢిల్లీలో బుధవారం స్వాతంత్ర్య దినోత్సవాలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ

## రాష్ట్రంలో కొత్తగా 223 పంచాయతీలు

>> 12,769 ఉండగా, వాటికి 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హాయంలో కొత్తగా 223 గ్రామపంచాయతీలను చేయాలని ప్రతిపాదిస్తూ అసెంబ్లీ, మండలి బిల్లును ఆమోదించాయి. ఈ బిల్లును అప్పటి అప్పటి గవర్నర్ తమిళి సై పెండింగ్‌లో పెటారు. ఆతరువాత వచ్చిన గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో కొత్త పంచాయతీలపై ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కాగా ములుగు మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త పంచాయతీల ఏర్పాటుతో పాటు జిల్లా కేంద్రమైన ములుగును మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ఒకేఒక్కడు..

>> గాయాల కారణంగా 17 రోజుల పాటు ఆయన ఆసుపత్రి పాలయ్యారు. దుండగులను బంధించే క్రమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఈ ఏడాది అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకాన్ని ప్రకటించారు. ఈ ఏడాది మొత్తం 1037 మందికి ఈ పతకాలు ప్రధానం చేయనున్నారు. ఇందులో 208 మందికి పోలీస్ మెడల్స్ ఫర్ గ్యాలంటరీ,75 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు,624 మందికి పోలీస్ విశిష్ట సేవా(మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను అందజేయనున్నారు. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 21 మందికి, ఆంధ్ర ప్రదేశ్ నుంచి 25 మందికి ఈ పతకాలు వరించనున్నాయి. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో ఒకరికి రాష్ట్రపతి(ప్రెసిడెంట్ ఫర్ గ్యాలంటరీ) గ్యాలంటరీ అవార్డుకు చదువు యాదయ్య ఎంపికయ్యారు. ఏడుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డుకు సునీల్ దత్(ఎస్పీ),మోరకుమార్(రిజర్వ్ ఇన్‌స్పెక్టర్), శనిగరపు సంతోష్(రిజర్వ్ ఎస్ఐ),ఎ.సురేష్(జూనియర్ కమాండో),వి.వంశీ(జూనియర్ కమాండో)కంపాటి ఉపేందర్(జూనియర్ కమాండో),పాయంరమేష్ (జూనియర్ కమాండో) ఎంపికయ్యారు. ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేకు ప్రెసిడెంట్ మెడల్(రాష్ట్రపతి పతకం) సంజయ్‌కుమార్ జైన్(అదనపు డీజీపి),కటకం మురీధర్(డిసిపి) ఎంపికయ్యారు. 11 మందికి పోలీస్ విశిష్ట సేవా(మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్) పతకాలు అవినాష్ మొహంతి(పోలీస్ కమిషనర్-సైబరాబాద్),జమీల్ బాషా(కమాండంట్),పి.కృష్ణమూర్తి(అదనపు ఎస్పీ),కె.రాము(ఎస్ఐ),అబ్దుల్ రఫీక్(ఎస్ఐ), ఇక్రమ్ అబ్ ఖాన్ (ఎస్ఐ), శ్రీనివాస్ మిశ్రా(ఎస్ఐ),కె.బాలకృష్ణయ్య(ఎస్ఐ),ఎ.లక్ష్మయ్య(ఎస్ఐ),జి.వెంకటేశ్వర్లు(ఎస్ఐ),నూతలపాటి జ్ఞానసుందరి(ఇన్‌స్పెక్టర్) ఉన్నారు. ఇవ్వనున్నారు. ఇక, ఆంధ్రా నుంచి నలుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ,ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం, 19 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ పతకాలు అందజేయనున్నారు.



# ఇడి డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ నియామకం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ బుధవారం నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ధృవీకరించింది. పదవీ బాధ్యతలుచేపట్టినప్పటినుంచి రెండు సంవత్సరాలపాటు లేదా తదుపరి ఉత్తర్వులు జారీచేసేంతవరకూ ఈడీ డైరెక్టర్‌గా ఆయన కొనసాగుతారని ఒక నియామక ప్రకటన వెలువడింది.57 ఏళ్ల రాహుల్ నవీన్ 2019 నవంబరులో ఈడీ స్పెషల్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1993 ఐఆర్ఎస్ ఆఫీసర్ కేడర్‌కు చెందిన ఆయన గత ఏడాది సెప్టెంబరులోనే ఈడీకి తాత్కాలిక డైర్టెర్‌గా బాధ్యతలుచేపట్టారు. ఇన్‌టర్మ్ ఈడిగా ఆయన హయాంలోనే వేరువేరు మనీలాండరింగ్‌కేసుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్‌లు అరెస్టు అయ్యారు. ఈడీ డైరెక్టర్‌గా సంజయ్‌కుమార్‌మిశ్రా పదవీకాలాన్ని తరచూ పొడిగించడం సరికాదంటూ సుప్రీంకోర్టు అప్పట్లో స్పష్టంచేయడంతో రాహుల్ నవీన్‌ను ఈడీ తాత్కాలిక చీఫ్‌గా కేంద్రం నియమించింది.

# పంద్రాగస్టుకు ‘గోల్కొండ’ రెడీ

>> సాంప్రదాయ దుస్తులలో కళాకారులు ఇచ్చే ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయించారు. వివిద కళారూపాలకు చెందిన వెయ్యి మందికి పైగా కళాకారులు, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పిల్లల్లో దేశభక్తి స్ఫూర్తిని రగిల్చేందుకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి ఏర్పాట్లు చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు,ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిపి జితేందర్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్,ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార స్పెషల్ కమిషనర్ హనుమంతరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.మంగళవారం కూడా డిజిపి జితేందర్ తన టీమ్‌తో వెళ్లి ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

# ఆ ‘గుట్టు’ వెనుక ఎవరు?

>> హడావుడి చేయడం ఆనవాయితీగా మారింది. జలమండలిలో వేలకోట్ల ప్రాజెక్టులు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన దాఖలాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపనిని ఏజెన్సీలతో సమీక్షించడం తప్ప, క్షేత్రస్థాయిలో పరిశీలనలు అంతంత మాత్రమే. ఒక వేళ పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం, థర్డ్ పార్టీ ఏజెన్సీలతో తనిఖీలు నిర్వహించి ఉంటే ప్రారంభదశలో లోపాలు బయటకు వచ్చేవి. కానీ అధికారులు చేయడం లేదు. టన్నెల్ గోడనే ధ్వంసం అయిందంటే ప్రాజెక్టులోని మిగిలిన పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టగా 2021 జూన్ 11న మెఘా ఇంజనీరింగ్ సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా పంపుహౌజ్, సంపు, మూడు టన్నెల్, పంపుహౌజ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తున్నారు. పంపింగ్ మెయిన్స్ 50 కిలోమీటర్లమేరకు మూడువరసల 2,325 ఎంఎం డయా పైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. ఎలక్ట్రోమెకానికల్, పనుల్లో భాగంగా పంపులు, మోటార్లు సబ్‌స్టేషన్ పవర్ ట్రాన్స్‌మిషన్ మెయిన్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. జూలై 2021 నుంచి పనులు నడుస్తున్నాయి. 60శాతం పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాగార్జునసాగర్‌లోకి 3.5లక్షల క్యూసెక్కుల వరద రావడంతో టన్నెల్‌గోడ ధ్వంసమైంది. సుంకిశాలకు జరిగిన నష్టంను గుత్తేదారు సంస్థ భర్తిస్తుందని ప్రభుత్వంకు ప్రజలకు ఏలాంటి నష్టంలేదని పేర్కొంటున్నారు. నష్టం గుత్తేదారులు భరిస్తారు చెప్పడం, తూతూ మంత్రంగా షోకాజు నోటీసు ఇవ్వడం, అధికారుల సస్పెండ్ చేస్తూ చేతులు దులిపేసుకుందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. సుంకిశాల ప్రాజెక్టుపై పనులపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసేందుకు సిద్ధమవుతుందా లేదా అన్నది వేచిచూడాల్సిందే. కాగా సుంకిశాల ఘటనకు బాధ్యుతలను చేస్తూ ప్రాజెక్టు డైరక్టర్ సుదర్శన్‌ను నాన్‌ఫోకల్ స్థానానికి బదిలీ చేయగా, సర్కిల్ - 3 అధికారులపై సస్పెన్షన్ చేసింది. సిజిఎం కిరణ్‌కుమార్, జిఎం మారియారాజ్, డిజిఎం ప్రశాంత్, మేనేజర్ లతను సస్పెండ్ చేస్తున్నట్లు పురపాలక శాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.
కాగా సుంకిశాల సంఘటనపై జలమండలి నుంచి నివేదిక తెప్పించుకోవడంతో పాటు విజిలెన్స్ నుంచి విచారణ చేయిస్తున్నట్లు తెలిసింది. టాటా కన్స ల్టెంట్ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్‌ను 2021లో ఇచ్చింది. అయితే ఈ డిపిఆర్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని తెలిసింది. ఈ నిర్మాణ పనులవిషయంలో జలమండలికి చెందిన ఒక అధికారుల పాత్రపై ప్రభుత్వం ఆరా తీస్తుంది. నివేదిక ప్రకారం నిర్మాణం జరగకపోవడం ఒకవైపు అయితే నిర్మాణం జరుగుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడం మరొక కారణంగా పేర్కొంటున్నారు. ప్రాజెక్టు వ్యయం ఎందుకింత భారీ స్థాయిలో పెరిగిందన్న దానిపై కూడా ఆరా తీస్తున్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.850కోట్ల నుంచి రూ.2300కోట్లకు పైగా పెరిగింది. వేల కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఏజెన్సీపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జలమండలిలో ఒక్క ఈ సుంకిశాల ప్రాజెక్టులోనే కాకుండా ప్రతి వ్యవహారంలో సదరు ఉన్నతాధికారి అన్ని తానై వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 967558
2nd Prize Rs.7000/- 15535
3rd Prize Rs.3500/-
05141 06961 14835 25731 31184
62197 70222 80431 91176 93777
4th Prize Rs.200/-
1497 2464 4955 5698 6575
6620 7328 8096 8471 9923
5th Prize Rs.100/-
0659 1172 2686 3400 3548
5241 5909 6583 6705 9212
6th Prize Rs.50/-
0010 1268 3057 4838 6679 8194
0125 1411 3237 4840 6702 8225
0127 1504 3300 5144 6778 8262
0133 1622 3322 5154 6813 8374
0190 1777 3346 5175 6892 8634
0353 1841 3476 5399 7233 8741
0713 1901 3698 5413 7257 8819
0714 1908 3739 5417 7378 8951
0771 1918 3987 5532 7419 8959
0810 1949 4213 5604 7430 9003
0865 2016 4225 5727 7465 9377
0902 2128 4342 5808 7485 9455
0951 2189 4350 6100 7550 9530
0992 2332 4362 6153 7551 9837
1085 2352 4486 6350 7770 9987
1089 2554 4499 6403 7848
1092 2744 4737 6640 7911

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 514612
2nd Prize Rs.7000/- 32514
3rd Prize Rs.3500/-
08993 15114 21991 26294 44948
49345 53109 54461 55063 67522
4th Prize Rs.200/-
0771 2136 2851 4221 5702
6076 7079 7657 8626 9608
5th Prize Rs.100/-
0319 0392 2048 3924 4478
5210 6051 7704 7879 9411
6th Prize Rs.50/-
0020 2054 3950 5739 7614 8809
0065 2301 3984 5854 7630 8855
0185 2357 4006 6008 7647 8976
0271 2375 4050 6030 7651 9071
0422 2392 4240 6094 7708 9130
0545 2734 4343 6097 7714 9169
0593 2974 4358 6141 7725 9175
0751 3153 4631 6228 7958 9177
1009 3188 4732 6507 8039 9385
1028 3209 4768 6579 8138 9409
1078 3210 4831 6591 8268 9565
1201 3217 4867 6944 8284 9700
1238 3253 5082 6971 8321 9718
1547 3321 5122 7044 8334 9767
1734 3512 5132 7136 8518 9850
1829 3564 5710 7196 8527
1944 3918 5730 7526 8548

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 942205
2nd Prize Rs.7000/- 96195
3rd Prize Rs.3500/-
09474 20211 23717 26884 37797
44056 54864 55123 79974 97219
4th Prize Rs.200/-
0260 0662 3806 5576 6004
7374 7823 7922 8709 8781
5th Prize Rs.100/-
0698 1851 2064 2771 5624
5797 6453 6804 7504 8358
6th Prize Rs.50/-
0051 1733 3266 4523 6417 8260
0224 1827 3301 4642 6427 8320
0259 1840 3304 4907 6622 8344
0296 1945 3508 4912 6780 8357
0442 1967 3721 4950 6823 8530
0794 2011 3726 4977 6835 8586
0854 2406 3917 5133 6867 8652
1015 2425 4013 5150 7023 8742
1125 2480 4045 5297 7047 8786
1217 2574 4202 5359 7461 8881
1301 2624 4216 5605 7483 8896
1305 2718 4276 5721 7573 8997
1349 3056 4303 5859 7654 9062
1406 3068 4314 5965 7827 9103
1660 3138 4411 6152 8019 9780
1680 3176 4443 6247 8143
1688 3239 4501 6343 8248

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843440
2nd Prize Rs.7000/- 85439
3rd Prize Rs.3500/-
00218 08368 25197 43312 44617
53307 55056 63790 77099 86496
4th Prize Rs.200/-
0678 2254 2503 3247 4093
4768 6424 6627 8632 9676
5th Prize Rs.100/-
1530 3416 3605 4563 6822
7982 7998 8855 8860 9642
6th Prize Rs.50/-
0104 1818 4029 5682 7265 8623
0325 2142 4124 5727 7274 8653
0446 2300 4183 5730 7378 8670
0577 2459 4196 5759 7413 8912
0581 2531 4387 5861 7521 9129
0723 2597 4503 5867 7923 9153
0786 2730 4574 6023 7951 9161
0824 2745 4690 6039 7983 9404
0897 2748 4715 6227 7992 9551
0934 2762 4819 6433 8025 9561
1086 3115 4897 6568 8106 9698
1236 3461 4940 6859 8354 9773
1313 3499 4980 6910 8366 9899
1335 3504 5372 6936 8372 9909
1495 3647 5375 6963 8474 9918
1502 3658 5620 7180 8493
1533 3866 5674 7240 8572

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 615525
2nd Prize Rs.7000/- 50780
3rd Prize Rs.3500/-
12276 16700 21677 23760 35252
54579 63601 75752 89874 94305
4th Prize Rs.200/-
1446 3076 3369 5372 5509
6151 7230 7288 8290 9370
5th Prize Rs.100/-
0706 2132 2777 3132 3994
4148 4331 4510 8460 8981
6th Prize Rs.50/-
0006 1716 3067 5347 6995 8698
0203 1769 3242 5451 7253 8849
0243 1810 3338 5833 7322 8857
0278 1899 3442 5858 7371 8879
0476 1906 3689 5927 7539 9046
0599 1907 3758 5970 7604 9083
0610 1909 3896 6121 7739 9085
0665 1918 3928 6286 7968 9144
0693 1966 4060 6343 8004 9176
0735 2034 4068 6474 8064 9222
0894 2069 4203 6629 8090 9471
0992 2230 4348 6644 8241 9657
1381 2291 4424 6655 8390 9746
1445 2388 4871 6758 8429 9802
1537 2519 4927 6780 8545 9930
1611 2521 5007 6968 8599
1622 2717 5222 6970 8623

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 758288
2nd Prize Rs.7000/- 77154
3rd Prize Rs.3500/-
17886 26397 40783 48736 51070
54106 88701 88824 90463 95232
4th Prize Rs.200/-
1490 1592 2048 3380 4454
5616 5751 7250 7405 9914
5th Prize Rs.100/-
0681 1224 1924 1949 2375
4173 6573 7732 9503 9942
6th Prize Rs.50/-
0050 1629 3687 5571 6678 7935
0136 2137 4165 5590 6799 7967
0327 2299 4203 5598 6959 8098
0515 2356 4228 5635 7016 8125
0600 2567 4247 5639 7037 8289
0797 2716 4433 5735 7232 8328
0800 2849 4465 5870 7261 8349
0832 2883 4483 5962 7302 8549
0887 2911 4491 5991 7321 8890
0931 2955 4699 6198 7400 9141
0955 3012 4821 6216 7455 9330
0956 3093 5003 6282 7478 9368
1086 3138 5356 6296 7511 9594
1177 3216 5377 6381 7535 9772
1211 3402 5387 6395 7568 9879
1230 3504 5395 6418 7622
1552 3611 5433 6427 7894

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 375132
2nd Prize Rs.7000/- 38268
3rd Prize Rs.3500/-
01986 02310 20447 29777 30213
35435 44479 54832 60024 61023
4th Prize Rs.200/-
2377 2585 2621 3430 3454
3815 4834 6007 9605 9654
5th Prize Rs.100/-
1227 1358 1359 1388 1894
2609 2731 3969 6684 9990
6th Prize Rs.50/-
0048 0936 2894 4205 6441 8052
0050 1009 2950 4515 6749 8178
0092 1060 3059 4651 6811 8182
0216 1079 3074 4875 6969 8610
0243 1094 3083 4931 7047 8639
0348 1252 3132 5112 7139 8750
0382 1742 3163 5130 7308 9077
0396 1796 3405 5203 7397 9202
0516 1968 3413 5265 7462 9352
0613 2150 3439 5278 7477 9449
0615 2262 3493 5434 7547 9621
0644 2390 3506 5470 7572 9700
0652 2497 3549 5580 7721 9781
0747 2600 3687 5585 7821 9915
0819 2749 3783 5631 7898 9992
0873 2804 3970 5838 7973
0915 2856 3985 6369 8046

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 764481
2nd Prize Rs.7000/- 02573
3rd Prize Rs.3500/-
01353 11628 12669 14468 62483
63959 72100 72359 85014 97450
4th Prize Rs.200/-
0093 0777 1772 2592 2634
4066 6465 7132 9398 9888
5th Prize Rs.100/-
0352 0449 0496 0997 1890
2251 2465 3185 6247 7573
6th Prize Rs.50/-
0091 1823 3618 5469 7544 8989
0178 2254 3817 5608 7546 9137
0196 2394 4014 5730 7583 9359
0397 2522 4193 5980 7644 9412
0503 2630 4317 6177 7722 9420
0532 2756 4349 6198 7723 9474
0628 2781 4397 6211 7743 9550
0641 2833 4435 6289 7814 9605
0654 2945 4524 6331 7859 9642
0659 2987 4624 6334 8109 9766
0880 3002 4724 6339 8255 9836
0909 3160 4809 6539 8332 9898
1150 3349 4939 6633 8509 9989
1326 3369 5086 6649 8523 9991
1545 3422 5159 6954 8614 9994
1588 3436 5231 7461 8617
1597 3558 5337 7508 8793

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843878
2nd Prize Rs.7000/- 42694
3rd Prize Rs.3500/-
18558 20700 27927 29381 33616
58226 61652 63430 77494 92485
4th Prize Rs.200/-
0930 3791 4309 4959 5570
5703 7896 8120 8673 9372
5th Prize Rs.100/-
1041 3995 4646 5369 5739
6006 7029 8682 8756 9228
6th Prize Rs.50/-
0058 1662 3570 5136 7117 8642
0071 1666 3647 5225 7439 8771
0180 1722 3676 5657 7476 8816
0234 1783 3782 5717 7497 8938
0345 1804 3802 5836 7558 9115
0407 1928 3905 6234 7830 9123
0697 1961 4056 6238 7849 9419
0827 2095 4166 6262 7887 9499
0841 2327 4422 6364 7918 9631
1121 2426 4444 6371 7971 9670
1212 2466 4496 6460 8015 9687
1300 2942 4732 6495 8058 9712
1352 3154 4852 6581 8067 9801
1368 3266 4882 6732 8126 9953
1475 3313 4886 6894 8142 9954
1527 3445 4962 6952 8423
1559 3480 5029 6962 8486

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 386140
2nd Prize Rs.7000/- 97810
3rd Prize Rs.3500/-
18383 18919 29499 31856 42629
53583 64716 75529 86512 97623
4th Prize Rs.200/-
0167 0421 1238 1718 2185
2440 8198 8504 9214 9651
5th Prize Rs.100/-
1642 1917 2437 2877 2903
4832 5803 6399 7324 8534
6th Prize Rs.50/-
0058 1580 3215 4519 6477 8011
0197 1651 3330 5011 6727 8223
0211 1663 3337 5013 6850 8389
0262 1685 3370 5022 6954 8459
0372 1878 3486 5158 7104 8611
0832 2110 3495 5284 7167 8787
0854 2358 3719 5325 7262 8831
0914 2394 3736 5759 7297 9060
0988 2517 3863 5826 7307 9185
1041 2597 3891 5931 7327 9228
1129 2617 3931 6045 7381 9831
1152 2704 4058 6134 7416 9840
1240 2835 4252 6202 7492 9935
1265 2849 4295 6255 7850 9942
1397 3064 4327 6380 7900 9989
1424 3149 4355 6387 7934
1554 3169 4473 6430 7944

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 241753
2nd Prize Rs.7000/- 74733
3rd Prize Rs.3500/-
17789 28587 39405 41421 52303
52845 63122 74237 85576 96554
4th Prize Rs.200/-
1157 1622 2025 3684 4052
4500 6164 7105 7355 9253
5th Prize Rs.100/-
2915 3269 4986 5962 6457
6963 8175 8243 8961 9835
6th Prize Rs.50/-
0069 1827 3077 4803 6801 8858
0090 2020 3078 4866 6812 8888
0167 2172 3083 5033 6891 8989
0180 2188 3107 5105 6920 9025
0191 2253 3150 5185 7048 9221
0393 2269 3187 5286 7313 9264
0414 2356 3318 5561 7369 9285
0561 2423 3472 5679 7450 9300
0620 2452 3484 5691 7498 9657
0763 2512 3633 5702 7510 9660
0945 2778 3652 5722 7674 9748
1095 2867 3792 5823 7726 9767
1199 2872 4213 5912 8287 9804
1265 2908 4289 6127 8482 9819
1426 2959 4292 6132 8603 9867
1444 2985 4301 6547 8644
1509 3027 4668 6655 8811

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 429839
2nd Prize Rs.7000/- 12998
3rd Prize Rs.3500/-
02377 12650 13086 14130 34154
59494 70976 77959 88339 96166
4th Prize Rs.200/-
0710 1222 2837 5159 5893
5997 8825 8874 9282 9798
5th Prize Rs.100/-
1986 3253 5366 6256 6785
6901 7351 8033 8739 9201
6th Prize Rs.50/-
0232 1858 3033 5569 6938 8518
0381 1873 3082 5594 6969 8625
0555 1971 3087 5724 6997 8673
0586 2006 3257 5821 6999 8999
0734 2096 3347 5845 7109 9143
0847 2218 3394 5872 7135 9265
0850 2236 3495 6036 7192 9479
0994 2406 3773 6254 7200 9621
1081 2488 3918 6354 7239 9682
1243 2502 4070 6402 7418 9685
1281 2532 4529 6436 7559 9692
1295 2642 4584 6501 7588 9860
1410 2794 4680 6502 7736 9912
1486 2802 4748 6661 8290 9947
1756 2932 4855 6668 8338 9967
1784 2942 5361 6836 8375
1856 2964 5500 6925 8385

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం
fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 8+16 వెల: 6.50

ముఖ్యమంత్రి రేవంత్ 17న హస్తినకు 7
డాక్టర్ హత్యకేసుపై దర్యాప్తు ముమ్మరం 9



## శుభాకాంక్షలు

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్‌కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# పంద్రాగస్టుకు 'గోల్కొండ' రెడీ



పంద్రాగస్టు వేడుకలకోసం ముస్తాబైన గోల్కొండ కోట

### సిఎం హోదాలో తొలిసారి పతాకం ఆవిష్కరించనున్న రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయి. ప్రతీసారి జరిగినట్లే ఈ సారి కూడా పంద్రాగస్టు వేడుకలకు గోల్కొండ కోట వేదిక అయ్యింది. తొలుత వేదకను పరేడ్ గ్రౌండ్‌కు మార్చాలని ప్రతిపాదనలు వచ్చినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం గోల్కొండలోనే పంద్రాగస్టు వేడుకలు కొనసాగించాలని స్పష్టం చేశారు. సిఎం హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా గోల్కొండ కోటలో గురువారం ఉదయం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించను న్నారు. రెండు రోజులుగా గోల్కొండ కోట రంగుల లైట్లతో ముస్తాబై త్రివర్ణ పతకాన్ని తలపిస్తూ నగర ప్రజలందరికీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. స్వాతంత్రదినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం గోల్కొండ కోటను సందర్శించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించేలా >>2



### కొత్త సంస్కరణలతో

# కొంగ్రొత్త భారతం

### శరవేగంతో సమ్మిళిత అభివృద్ధి వైపు

### స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకువెళుతున్న భారత్ కొత్తసంస్కరణలతో నవీనశకానికి పునాదులు వేసుకుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధిరంగం మరింత మెరుగవుతుందన్న లక్ష్యంతో కృత్రిమ మేధ, సెమికండక్టర్స్ వంటి అనేక కొత్తరంగాలనుప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మైక్రోలికవనరుల అభివృద్ధికి కూడా అత్యంతప్రాధాన్యత ఇవ్వడం వల్లనే అభివృద్ధిచెందిన దేశంగా రూపాంతరం చెందేందుకు శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు >>2



బుధవారం హెడ్‌కానిస్టేబుల్ యాదయ్యను సన్మానిస్తున్న డిజిపి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు

# ఒకే ఒక్కడు..

### హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి శౌర్యపతకం

### తెలంగాణకు 21 గ్యాలంటరీ అవార్డులను ప్రకటించిన కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** 78వ స్వాతంత్ర దినోత్సవం (పంద్రాగస్ట్) వేడుకలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ,పోలీసు,ఫైర్ సర్వీస్,హోంగార్డ్,సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీస్ పతకాలను బుధవారం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 1037 మందికి ఈ పథకాలను ప్రధానం చేయనున్నారు. ఇక,ఈసారి అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకం ఒకరికి మాత్రమే వరించింది. అది కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్‌ను ప్రకటించారు. రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్ యాదయ్యకు రావడంపై రాష్ట్ర డిజిపి జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. యాదయ్యను తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య 2022లో ఓ దొంగతనం కేసులో ధైర్యంగా వ్యహరించారు. గొలుసు చోరీలు,ఆయుధాల డీలింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దుండగులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి,రాహుల్‌ను సాహసోపేతంగా పట్టుకున్నారు. 2022 జూలై 25న దొంగతనానికి పాల్పడుతుండగా యాదయ్య వీరిని అడ్డుకున్నారు. దీంతో దుండగులు ఆయనపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశారు. ఛాతీ పైబాగాన పలు మార్లు పొడిచారు. తీవ్ర రక్తస్రావం అయినప్పటికీ ఆయన వారిని పట్టుకున్నారు. తీవ్ర >>2

# మా పోటీ ప్రపంచంతోనే

### ఎపి, కర్ణాటక, తమిళనాడుతో కాదు..

### పదేళ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తా

### ఫ్యూచర్ సిటీలో కాగ్నిజెంట్‌కు స్థానం

### సంస్థ నూతన క్యాంపస్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్



బుధవారం సిఎం రేవంత్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న కాగ్నిజెంట్ ప్రతినిధులు. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు14:** అభివృది విషయంలో తమ పోటీ పొరుగున ఉన్న ఏపీ,కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలతో కాదని, ప్రపంచంతోనే మేము పోటీ పడతాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏపీలో ప్రభుత్వం మారగానే హైదరాబాద్ నుంచి పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలిళ్తాయనే చర్చజరిగింది కానీ, ఇక్కడ ఉన్నట్లుగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు అనేక మౌలిక సదుపాయాలతో కూడిన హైదరాబాద్ నగరం పొరుగు రాష్ట్రాల్లో లేదన్నారు. విదేశీ పర్యటన ముగించుకుని తెలంగాణకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రం ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. కోకాపేట జిఎఆర్ బిల్డింగ్ వద్ద ఈ నూతన ప్రాంగణాన్ని ప్రారంభించిన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిపై ఏ మాత్రం అభిప్రాయబేధాలు లేవని, ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో ఫోర్త్ సిటీని నిర్మించబోతున్నామని, విదేశీ పర్యటనలో పలుసంస్థల ప్రతినిధులు,వ్యాపారవేత్తలతో సమావేశమయ్యానని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వారు ఎంతో ఉత్సాహం చూపించారని, రూ.31,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రానున్న రోజుల్లో మరిన్ని ఒప్పందాలు కుదరనున్నాయని చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికోసం తానుప్రపంచంతో పోటీ పడుతున్నానని, వచ్చే పది సంవత్సరాలలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా చేయాలన్నదే నా విజన్ సిఎం రేవంత్‌రెడ్డి ఈ సమావేశంలో చెప్పారు. హైదరాబాద్ నగరం ఉన్నపళంగా ఎవరో ఒకరి వల్లఅభివృద్ధి చెందలేదని సుమారు 430ఏళ్లక్రితం నుంచి కులీకుత్‌బ్‌షాలు, నిజాం రాజులు,బ్రిటీషర్లు కలిసి హైదరాబాద్,సికింద్రాబాద్ నగరాలను అభివృద్ధి చేశారన్నారు. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు పునాది పడితే ఆ తర్వాత చంద్రబాబునాయుడు, వైఎస్‌ఆర్ మూడో నగరంలో సైబరాబాద్‌ను డెవలప్ చేశారన్నారు. నేతల మధ్య సిద్ధాంతపరమైన వైరుధ్యాల ఉన్నా హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని అందువల్లే హైదరాబాద్‌కు పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి డెవలప్ చేయబోతున్నామని చెప్పారు. మొదటిది కోర్ ఆర్బన్ ఏరియా హైదరాబాద్,రెండోది సెమీ ఆర్బన్ ఏరియా, ఇక్కడ మేము తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. మూడోది రీజినల్ రింగ్ రోడ్ బయట ఉన్న రూరల్ తెలంగాణ అని, అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో అసియోలోనే అత్యుత్తుమ గ్రామాలను ఇక్కడ అభివృది చేస్తామన్నారు.పదేళ్లలో తెలంగాణను ట్రిలియన్ ఎకనామీగా మార్చడమే మా లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫ్యూచర్ స్టేట్‌గా మారనున్నదని,ప్రపంచ అవసరాలు తీర్చేలా >>2

### రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు

# జూడాల పిలుపు

### ఆసుపత్రిలో ఒపి సేవలు బంద్

### గాంధీలో జూడాలకు మంత్రి సీతక్క సంఘీభావం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్యకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఓపి సేవల బంద్‌కు జూనియర్ వైద్యులు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రుల్లో వైద్య సేవల్లో అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రి వద్ద జూనియర్ వైద్యులు భారీ సంఖ్యలో నిరసన తెలిపారు. కోల్‌కతాలో మెడికల్ విద్యార్థిపై జరిగిన దాడికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలనీ, ఘటనపై సిబిఐ ద్వారా వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలలో రెసిడెంట్ డాక్టర్లకు జూనియర్ డాక్టర్లకు కనీస >>2

### తెలంగాణ రాజ్యసభ అభ్యర్థిగా

# అభిషేక్ సింఘ్వీ

### ఎఐసిసి అధికార ప్రకటన



**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుల ఉప ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడుదల చేయడంతో తెలంగాణలో ఖాళీగా ఉన్న స్థానంకు తన అభ్యర్థిగా ఎఐసిసి అభిషేక్ మను సింఘ్వీని ప్రకటించింది. బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కె.కేశవరావు కాంగ్రెస్‌లోచేరి తన రాజ్యసభ సభ్యత్వంకు రాజీనామాచేశారు. దేశంలోని అనేక రాష్ట్రాలో రాజ్యసభ సభ్యుల ఖాళీలకుకేంద్రం నోటిఫికేషన్ విడుదలచేసింది. రాజ్యసభ స్థానం ఎవరికి దక్కుతుందని కాంగ్రెస్ నేతల్లో నెలకొన్న ఉత్కంఠకు >>2



### కొత్త దరఖాస్తులకు

# ఉచిత కరెంట్

### విద్యుత్ ఉత్పత్తి సమస్యలకు త్రిసభ్య కమిటీ

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అగస్టు 14, ప్రభాతవార్త:** గృహ జ్యోతి కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింప చేయాలని ఉప ముఖ్యమంత్రి. ఇంధన శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క ఆదేశించారు. అర్హులైన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే అటువంటి వారికి మరల అవకాశం కల్పించాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి >>2

## నేడు మూడో విడత రుణ మాఫీ

### రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షల వరకూ వర్తింపు: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అగస్టు 14, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంట రుణాల మాఫీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 3వ విడత నిధులను విడుదల చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మూడో విడత నిధులను ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా వైరాలో జరిగే బహిరంగ సభలో విడుదల చేస్తారని చెప్పారు. ఈ మూడో విడతలో 1.50 లక్షల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకూ ఉన్న రుణాలను మాఫీ చేస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలంగాణ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. అగస్టు 15వ తేదీ లోగా రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హమీని నిలబెట్టుకున్నారని ప్రశంసించారు.

# ఆ 'గుట్టు' వెనుక ఎవరు?



### సుంకిశాల ఘటనను ఎందుకు దాచారు?

### వేల కోట్ల పనులపై థర్డ్‌పార్టీ నివేదికలు ఏవీ?

### నలుగురు అధికారుల సస్పెన్షన్

### జలమండలిలో అంతా ఇష్టారాజ్యం

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారెజ్‌కు సంబంధించి పియర్.19 కుంగిపోయిన ఘటనలో అధికారులు గంటల వ్యవధిలో అప్రమత్తమయ్యారు.. అధికారులు తనీఖీలు చేయడంతో పాటు పోలీసు స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశారు.. భారీ వర్షాలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకు పోయింది ఈ ఘటనకు సంబంధించిన అంశాలను అధికారులు తక్షణమే ప్రకటించారు. కానీ సుంకిశాల ఘటన బయటకు రావడానికి ఐదు రోజులు సమయం ఎందుకు పట్టింది?ఘటన వెలుగు చూడకుండా ఎవరు అడ్డుకున్నారు? ఎవరి లబ్ధికోసం ప్రయత్నాలు జరిగాయి? బయటకు రాకుండా అడ్డుకున్న వ్యక్తులు ఎవరు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆగస్టు 2వ తేది మధ్యాహ్నం ఘటన జరిగితే ఆగస్టు 7వతేది వరకు బయటకు రాకుండా అడ్డుకోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది. కోట్లాది రూపాయల ప్రాజెక్టు వెనుక జరుగుతున్న అవినీతి, జలమండలిలో ఉన్న అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుంకిశాల ఘటనపై వైఫల్యం ఎవరిది? వేలకోట్ల రూపాయల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నప్పుడు అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు? ఈ నిర్లక్ష్యానికి బాధ్యతకిందిస్థాయి అధికారులదేనా? ఉన్నత స్థాయి అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అధికారులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం, నిర్లక్ష్యానికి కారణమైన ఏజెన్సీ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోదా? తూతూమంత్రంగా చర్యలకు తీసుకోవడంపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతున్నాయి. సుంకిశాల ఘటనకు సంబందించి జలమండలి ప్రభుత్వానికి నివేదిక అందించింది. డైరక్టర్ సుదర్శన్‌ను నాన్‌ఫోకల్ పోస్టులో బదిలీ చేయగా, నలుగురు అధికారులను సస్పెండ్ చేసిన అంశాన్ని బయటకు ప్రకటించారు. కానీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికను మాత్రం బహిరంగంగా ప్రకటించకపోవడంపై పలు అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే సుంకిశాలకు సంబంధించి పనులలో నాణ్యత లోపించిందని ప్రభుత్వానికి అందించిన ప్రాథమిక నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. సాంకేతికపరంగా కూడా పలు అంశాలపై ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిసింది. సుంకిశాల పనులు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అధికారులు, ప్రాజెక్టు డైరక్టర్, ఈఈడి, ఎండిలు ఎన్ని సార్లు తనిఖీ చేసారంటే అధికారుల వద్ద సమాధానం దొరకడం లేదు. సమీక్షలతో సరిపుచ్చిన అధికారులు,సంఘటన జరగగడానే >>2

# రాష్ట్రంలో కొత్తగా 223 పంచాయతీలు

### మున్సిపాలిటీగా ములుగు

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులను ఆదేశించింది. అయితే పాత పంచాయతీలతో పాటు కొత్త పంచాయతీలకు సైతం ఈసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. కొత్త పంచాయతీల ఏర్పాటుతో తెలంగాణలో పంచాయతీల సంఖ్య 12,991కి చేరింది ఇప్పటి వరకు >>2

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి గ్రీన్ సిగ్నల్

### రేవంత్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు14:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలనియామక అంశంపై రేవంత్‌ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరటలభించింది.ఎమ్మెల్సీ నియామకంపైగతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తాజాగా సర్వోన్నత న్యాయస్థానం స్టేవిధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఉంటుందని జస్టిస్ విక్రంనాథ్,జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా కూడా స్టే విధించాలని పిటీషనర్లు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీ నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్,ప్రభుత్వ హక్కులు హరించినట్లే అవుతుందని, ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని ధర్మాసనం పేర్కొంది. కాగా, తమ నియామ కాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని బిఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రవణ్,కుర్ర సత్యనారాయణలు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్,రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం పిటీషన్‌పై విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది.

వార్త

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.

-విలియం కాంటన్

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు!

'ఉత్తమ్ ఖేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండు పనులు చేతకాని వాడిని ఉద్యోగంలోకి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి 77 సంవత్సరాలు పూర్తయినా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా మరోకపక్క రైతుల సంక్షేమం, అభ్యున్నతే తమ ధ్యేయమని పాలకులు పదేపదే చెబుతున్నా రైతుల జీవనం మాత్రం రోజురోజుకు దినదిన గండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. వరుణదేవుడి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధికశాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ఈ సమస్య, ఆ సమస్య అని కాదు. విత్తే దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. ఈ సమస్యల సంక్షోభంలో వ్యవసాయరంగం రోజురోజుకు కూరుకుపోతున్నది. దేశవ్యాప్తంగా ఎందరో రైతులు ఆత్మహత్యల బాటపడుతున్నారు. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనలేకపోయినా ఇందుకు తాము బాధ్యులం కాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఇది ప్రభుత్వం చేస్తున్న హత్యలే అంటూ విమర్శలు కురిపించడం, రైతు కుటుంబాలను పరామర్శించడం పరిపాటి అయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలవైపు దృష్టి సారిస్తారనుకోవడం భ్రమే అవుతుంది. ఎందరో నాయకులు పాదయాత్రలు చేసి రైతుల వద్దకు వెళ్లి కన్నీరు కార్చినవారే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులపై వలకబోసిన ప్రేమ,వాత్సల్యాలు, అధికారంలోకి రాగానే మరిచిపోతున్నారు, లేక మరిచిపోయినట్లు నటిస్తున్నారో. యాత్రలు, ఓదార్పులన్నీ అధికారంలో ఉన్నవారిని ఇరకాటంలో పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్నారనే వాదనలకు రోజురోజుకు బలం చేకూరుతున్నది. వాస్తవంగా నాయకులకు రైతుల సమస్యలు తెలియవా? ఈ సమస్యలు ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకువచ్చినవా? అధికారంలో ఉన్నప్పుడు వారు ఏం చేశారు? దశాబ్దాల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించకపోగా అంతకంతకు పెంచడంలో నాయకుల పాత్ర లేదా?అన్నీ ప్రశ్నలే. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభం నుంచే లోపాలతోనే మొదలవుతున్నది. వ్యవసాయం, బ్యాంకు తదితర సంబంధిత శాఖలకు చెందిన అధికారులు అందరూ కలిసి వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తారు. ఎరువులు ఎంత కావాలి? విత్తనాలు ఎన్ని కావాలి? బ్యాంకులు ఇచ్చే రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ సుదీర్ఘంగా చర్చించి పక్కాప్రణాళిక తయారు చేసి ఆమోద ముద్ర వేస్తారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరిగే తంతే ఇది. అయితే ఈ ప్రణాళిక ఎవరి కోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో రైతులకే తెలియదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. కనీసం రైతు సంఘాల ప్రతినిధులకు కూడా అందులో ప్రవేశం లేదు. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి తయారు చేసే ప్రణాళిక వాస్తవంగా క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు చాలా సందర్భాల్లోపొంతన ఉండడం లేదు. వర్షాలు, నీటి ఆధారాన్ని బట్టి ఏయే రకం పంటల విత్తనాలు వేయాలి? ఏ విత్తనం వాడాలి? తదితర అంశాలు రైతులు ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటారు. అందరూ ఊహించినట్టుగా రోహిణికార్తెలో వర్షాలు ఆరంభమై సకాలంలో చెరువుల్లోకి, కుంటల్లోకి నీరువస్తే విత్తే వంగడాలు వేరు.వర్షాలు ఆలస్యమై నీరు సమృద్ధిగా లేకపోతే వేసే విత్తనాలువేరు. ఇలా వర్షాల పరిస్థితులను బట్టి సాగు చేసుకుంటారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు.ఇక ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా, సబ్సిడీ మీద విత్తనాలు అందిస్తామని చెప్పినా పప్పుదినుసుల సాగు తగ్గిపోతున్నది. అలాగే పత్తి పంట పెట్టొద్దు ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని ఎందరు ఎన్ని విధాలుగా చెప్తున్నా కూడా చావో బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో ఎక్కువ పత్తిసాగుకే మొగ్గుచూపుతున్నారు. ఇతర పంటల కంటే పత్తి సాగు పెరిగిపోతున్నది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు పత్తి, మిర్చి తదితర వాణిజ్యపంటల రైతులే ఎక్కువ శాతం మంది ఉన్నారనే విషయం అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమై రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. విత్తనాల తయారీ, అమ్మకాలు అన్నీ ఒక మిధ్యగా తయారైనాయి. విత్తన చట్టంఉన్నా అది రైతుల కంటే దళారులకే ఉపయోగపడేలా ఉందని, దాన్ని మార్చాలని రైతులు ఏనాటి నుంచో విజ్ఞప్తుల మీద విజ్ఞప్తులుచేస్తున్నా ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రైతాంగంపై ఇటీవల కాలంలో కూలీలకొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎంతమందికి ఉపయోగపడిందేమోకానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలా విత్తే దగ్గర నుంచి పంటలు విక్రయించేవరకు అన్నీ సమస్యలే. రైతుల బతుకులతో సాగుతున్న రాజకీయ క్రీడ కొనసాగినంత కాలం వారి సమస్యలకు పరిష్కారం దొరకదేమో.

ఒరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఓర్మి.



మహాత్మాగాంధీ

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

## ప్రజావాక్కు



### పతాకాన్ని భద్రపరచాలి

రాబోయే స్వతంత్ర దినోత్సవం కోసం ప్రధాని హర్‌ఘర్‌కి తిరంగా అనే నినాదాన్ని ఇచ్చారు. ఇది శుభదాయకం. దేశ ఉన్నతిని పెంపొందించే విధంగా ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం మనకు ఎంతో ఆనందకరం. కానీ ఈ పతాకాన్ని చాలా మంది ఇళ్లపై అలాగే రోజులు, నెలల పాటు వదిలేస్తున్నారు. దానివల్ల జాతీయ పతాకం ఎండకు ఎండి వానకు తడిసిరంగు వెలిసిపోవడం మాసిపోవడం జరుగుతుంది. అందువల్ల ప్రజలు పంద్రాగస్టు సాయంకాలం కచ్చితంగా పతాకాన్ని జాగ్రత్తగా తొలగించి ఇంట్లో భద్రపరచాలి. ఇలా చేయడం వల్ల జాతీయ పతాకాన్ని దేశాన్నిగౌరవించిన ఉత్తమపౌరులుగా మిగులుతాం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థవైపు నుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు.ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలా మంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది. ఆ నిజ ఆదాయం సముపార్జించడంలో అందుకు తగినఆదాయ వనరులను కల్పించడంలో విఫలంఅయినట్టుకనపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

### విజ్ఞాన సముపార్జన అవసరం

బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్య్రం తేవడానికిదాదాపు మూడువందల సంవత్సరాలు పట్టింది. కానీ బ్రాహ్మణ భావజాలంనుండి బయటపడడానికి ఎన్ని వేల సంవత్సరాలు పడుతుందో అర్థంకావడం లేదు. ప్రపంచంలోఅన్నిచోట్ల వ్యాపారస్తుడే ధనార్జన చేస్తూ ఉన్నాడు. ఉపాధి కల్పిస్తూ ఉన్నాడు. సామాన్యులకే ఊడిగం చేయిస్తున్నాడు. రాచరిక పరిపాలన ప్రపంచంలో నేడు లేనే లేదు. ప్రజాస్వామ్యం,చదువులేని,తప్పుడు మాటలు వినే వాళ్ల చేతుల్లో చాలా ప్రమాదాకరమైన పరిస్థితుల లోనికి తీసుకువెళుతుంది. విజ్ఞాన సముపార్జన అవసరం.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### తప్పుల్లేకుండా ఓటరు జాబితా చేయాలి

స్థానిక ఎన్నికల నిర్వహణపై పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తుసైతం ప్రారంభంచేయాలి. ఎన్నికల నిర్వహణలో ప్రధానమైన వార్డుల విభజనపై ప్రభుత్వం మొదటగా దృష్టి సారించాలి.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయాలని అధికారులు ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లాలో ప్రజాపాలనలో కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లాలోని ఎంపిడీవో, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులకు గతంలో తప్పులుగా ఎంటర్ చేశారు.ఎన్నికల సంఘం నుంచి నియోజకవర్గం, మండలాలు, గ్రామాలవారీగా ఓటరు జాబితా రాగానే వార్డుల వారీగా విభజన చేయాలి. ఒకే కుటుంబం అంతా ఒకే దగ్గర ఓటు వేసేలా సౌకర్యాలు కల్పించాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### యువతలో మార్పు రావాలి

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తివైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకూఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధానకారణం.మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-డాక్టర్ వై.సంజీవ కుమార్, హైదరాబాద్

### జాగ్రత్త వహించాలి

కేన్సర్ల విజృంభణకు కారణమైన 34 కారణాల్లో ధూమపానం, మద్యపానం, వాయుకాలుష్యం ముందు వరసలో నిలుస్తాయి. కాబట్టి ధూమపానం, మద్యపానం జోలికి ఎవరూ వెళ్లకూడదు. ఒకవేళ ఎవరికైనా ఈ అలవాటు ఉన్నా ఈ కాలుష్యానికి దూరంగా ఉండాలి. వాయుకాలుష్యం జరగకుండా జాగ్రత్త వహించాలి. ధూమపానం,మద్యపానం వల్ల ఆరోగ్యాలపై ప్రభావం పడుతుంది. కేవలం తాగేవారికే కాకుండా వారి పక్కనున్నవారిపై కూడా ప్రభావం చూపుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# స్వతంత్ర భారతం -త్యాగాలకు ప్రతిరూపం

**నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరుతప్పడం లేదు. శత్రుదేశాలు పొంచిచూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్‌పట్ల సరైన దృక్పథంతో మెలగడంలేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయ డంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి.**



సుంకవల్లి సత్తిరాజు

స్వతంత్ర భారతదేశం 77 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 78వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో ఈ నేలపై స్వేచ్ఛావాయువులు ప్రసరించడానికి ప్రాణత్యాగాలు చేసిన అకుంఠిత దేశభక్తుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించడం మన కనీస ధర్మం. నాటి మన నాయకుల నిస్వార్థమైన దేశభక్తిని పార్టీల పేరుతోనో, వారు అనుసరించిన మార్గాలు, సిద్ధాంతాల పేరుతోనో కించపరచడం సబబుకాదు. స్వాతంత్య్ర సాధనంలో భిన్నమైన సిద్ధాంతాలు, విభిన్నమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పటికీ, వారిలోని భావవైరుధ్యాలు దేశ స్వాతంత్య్రానికి అడ్డురాలేదు. ఒక్కో వీరుడు ఒక్కొక్క మార్గాన్ని అనుసరించినా, వారి గమ్యం మాత్రం ఒక్కటే. అదే స్వాతంత్య్ర భారతం. స్వాతంత్య్రోద్యమ సమయంలో భారతదేశంలో అనేక మంది మహనీయులు నాటికాలంలో నాటుకుపోయిన అనేక సాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి తమ రచనల ద్వారా ప్రసంగాల ద్వారా, ప్రజలను చైతన్యపరచడం ద్వారా దేశ పునర్నిర్మాణంలో, సాంఘిక దురాచారాలను పారద్రోలడంలో విశేష కృషి చేశారు. ఒకవైపు ఆంగ్ల వలస పాలకుల అరాచకాలపై పోరాడుతూనే,మరోవైపు దేశ ప్రజల మధ్య నెలకొన్న అనైక్యతను పోగొట్టడానికి ప్రయత్నించారు. అజ్ఞానంలో మగ్గిపోతున్న దేశ ప్రజలను విద్యావంతులను చేయడానికి విద్యాలయాలను ఏర్పాటు చేసి అక్షరాస్యత కోసం శ్రమించారు. బాల్యవివాహాలను నిషేధించి, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి, కన్యాశుల్కం, సతీసహగమనం వంటి అసాంఘికమైన చర్యలను రూపుమాపడానికి, స్త్రీ విద్య కోసం స్వాతంత్య్రోద్యమ కాలంలోనే బీజంపడింది. రాజారామ్మోహన్ రాయ్, స్వామి వివేకానంద, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే వంటి సంఘసంస్కర్తలు స్వాతంత్య్రోద్యమానికి తమ సహకారం కొనసాగిస్తూనే దేశంలో పేరుకుపోయిన అనేక దురాచారాలను,రుగ్మతలను, మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో చాలా వరకు కృతకృత్యులైనారు. కందుకూరి వీరేశలింగం,గురజాడ అప్పారావు వంటి సంఘసంస్కర్తలు, సాహితీ స్రష్టలు తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంలోఎంతగానో సఫలీకృతులైనారు. భారత స్వాతంత్య్ర సమరంలో పలు ఉద్యమాలు కీలక భూమిక పోషించాయి. స్వాతంత్య్ర కాంక్ష రగిలించాయి. 1920 ఆగస్టులో ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం సుమారు 17 నెలల పాటు కొనసాగింది. ఈ ప్రధాన ఉద్యమం ద్వారా ప్రజల తీవ్రమైన స్వరాజ్య కాంక్షను తెల్లదొరలకు తెలియచెప్పడం జరిగింది. విదేశీ వస్తువుల బహిష్కరించాలన్న మహాత్మాగాంధీ పిలుపుకు విశేషమైన స్పందన వచ్చింది. ప్రజాఉద్యమాలను కఠినంగా అణచివేయడానికి బ్రిటిషు వలస ప్రభుత్వం అత్యంత క్రూరమైన రౌలత్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఎలాంటి విచారణ లేకుండా ఉద్యమకారులను రెండు సంవత్సరాలు కఠినంగా నిర్బంధించే హక్కు రౌలత్ చట్టం ద్వారా తెల్లదొరలకు సంక్రమించింది. ఈచట్టం 1919 మార్చి 21న అమల్లోకి వచ్చింది. ఈ ఉద్యమాల్లో అరెస్టు కాబడి, విడుదలయ్యే వ్యక్తులు ఎలాంటి ప్రజాకార్యకలాపాలు చేపట్టకుండా నిషేధం విధించబడింది. ఇది నాటి కాలంలో నల్లచట్టంగా పేర్కొనబడింది. ప్రజా ఉద్యమాలు తీవ్రం కావడంతో ఈ చట్టం రద్దుచేయబడింది. 24 రోజులపాటు సాగిన గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం కోట్లాదిమంది భారతీయుల్లోస్వాతంత్య్రం సాధించాలన్న స్ఫూర్తిని కలిగించింది. దండిలో ముగిసిన ఉప్పు సత్యాగ్రహం దండి సత్యాగ్రహంగా పిలవడింది. గాంధీజీ ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం సుమారు నాలుగు సంవత్సరాలు కొనసాగింది. ఆశించిన ఫలితాలు లేక ఉద్యమానికి ముగింపు పలకవలసి వచ్చింది.ముల్లును ముల్లుతోనే తీయాలని, భారతీయుల సహనాన్ని ఆంగ్ల



పాలకులు అసమర్థతగా భావించి, అరాచకం సృష్టిస్తున్న నేపథ్యంలో తనకంటూ ఒక సైన్యం తయారు చేసుకుని ఆంగ్లేయుల గుండెలదిరేలా తెల్లదొరలపై విప్లవ శంఖారావాన్ని దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనింప చేసి, కోట్లాదిమంది భారతీయుల హృదయాల్లో ఈనాటికీ ఒక అరుదైన యోధుడిగా నేతాజీ గుర్తింపబడడం విశేషం. బోస్ మరణం నేటికీ ఒక మిస్టరీగానే మిగిలింది. 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించి, భయమంటే తెలియని వీరునిగా ఆంగ్ల మర ఫిరంగులను తునాతునకలు చేసిన నేతాజీ నిజంగానే మరణం లేని మహావీరుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నాడు. ఇలా ఎంతో మంది నాయకులు తమదైన శైలిలో దేశ స్వాతంత్య్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, ఖుదీరాం బోస్ వంటి వారు కోట్లాది మంది భారతీయుల ఊపిరి నిలబెట్టడానికి తమ ఊపిరిని ఉరికంబమెక్కించిన ధీరులుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. భారతీయుల స్వరాజ్యకాంక్షను పాశవిక చట్టాలతో అణచివేయాలని భావించి జలియన్ వాలాబాగ్‌లో నరమేథం సాగించిన తెల్లదొరలు రెండవ ప్రపంచ యుద్ధం నాటికి భారతీయుల చెప్పుచేతుల్లోకి వచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో భారతీయుల సహకారం అర్థించారు. ప్రపంచ యుద్ధాలతో హడలెత్తిపోయి, భారతీయుల స్వాతంత్ర్య సమరాగ్ని జ్వాలల్లో శలభాల్లా మాడిపోయి, రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్య పునాదులు కదిలిపోతున్న తరుణంలో చేసేదిలేక భారత్‌కు స్వాతంత్య్రం ప్రకటించి పలాయనం చిత్తగించారు. దేశం విడిచిపోతూ భారత జాతి ఐక్యతను దెబ్బతీశారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టారు. పాకిస్థాన్ భారతదేశం నుండి విడిపోవడానికి మహ్మద్ అలీ జిన్నాతోపాటు ఆంగ్ల పాలకుల విభజన సిద్ధాంతం కూడా ప్రధానపాత్ర వహించింది. ఏదిఏమైనప్పటికీ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా, వీరుల త్యాగాలకు ప్రతిఫలంగా భారత దేశం స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నది. స్వాతంత్య్రోద్యమం నాటితరం సాగించిన అసమాన పోరాటం ఇది నేటి తరానికి చరిత్రగా మిగిలింది. చరిత్రను మరువడం ద్రోహం.గత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో నిక్షిప్తం చేయాలి. దేశం పట్ల భక్తి భావం ప్రతి ఒక్కరిలో జ్వలింప చేయాలి. ప్రతి ఒక్కరూ స్వార్థచింతన పక్కనబెట్టి దేశ క్షేమం పట్ల ఆసక్తి చూపాలి. దేశం బాగుంటేనే ప్రజలంతా బాగుంటారు. నాటితరం నాయకులు చేసిన సేవలు గుర్తెరిగి ప్రవర్తించాలి. చరిత్రను మరువడం మనల్ని మనం కించపరుచుకోవడమే. దేశానికి నాటి చరిత్ర అందించిన సందేశాన్ని నేటి యువతకు గుర్తుచేయాలి. అన్యాయం,అధర్మం, ద్రోహం,అరాచకం, అంగబలం, అర్థబలం, ఆయుధబలంతో మదపుటేనుగుల్లా చెలరేగే ఆంగ్ల పాలకులు ఒకవైపు, శాంతి, సహనం, ధర్మం, న్యాయం గుండెధైర్యం, ఆత్మాభిమానంతో భారతీయులు మరొకవైపు. ఇరుపక్షాల మధ్య సమాన స్థాయిలో పోరాటం సాగే పరిస్థితులు లేవు.అయినప్పటికీ ధర్మమే జయిస్తుందనే భారతీయుల విశ్వాసమే గెలిచింది. వీరుల త్యాగాలు ఫలించాయి. శతాబ్దాల భారతీయుల స్వప్నం నెరవేరింది. బోస్, భగత్ వంటి విప్లవ వీరులు ఒకవైపు గాంధీ, నెహ్రూ వంటి నాయకులు అహింసాయుత ఉద్యమాలతో మరొకవైపుభారత దేశం ఉద్యమాలతో హోరెత్తిపోయింది. ఒకటే గమ్యం ఒకటే లక్ష్యం దిశగా సాగిన నాటి స్వాతంత్య్రవీరుల చరిత్ర చిరస్మరణీయం. ఏఒక్క వీరునిత్యాగాన్ని విస్మరించినా అది మహాపరాధమే అవుతుంది. స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత 77 సంవత్సరాల స్వపరిపాలనలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించాం. ఆకలి,దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి సమస్యలను చాలా వరకు అధిగమించాం. ఇప్పటికీ పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలున్నప్పటికీ నాటికీ, నేటికీ చాలా వ్యత్యాసముంది. దేశం పలురంగాల్లో స్వయం స్వావలంభన సాధించింది. ఇతర దేశాల మీద ఆధారపడే రోజుల నుండి, ఇతర దేశాల తలరాతలను మార్చే స్థితికి భారత్ చేరుకుంది. అప్పటి ప్రధాని పి.వి నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో భారత్‌లో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. అలాగని భారత్‌లో పరిస్థితులన్నీ సజావుగా ఉన్నాయని, సమస్యలన్నీ తీరిపోయాయని చెప్పలేం. నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరు తప్పడం లేదు. శత్రుదేశాలు పొంచి చూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్ పట్ల సరైన దృక్పథంతో మెలగడం లేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయడంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి. •

# అధిక పనిగంటలు 'భార' మేనా!

ఫిరోజ్ ఖాన్

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో పోటీ పడాలంటే యువకులు వారానికి 70గంటలు పని చేయాలని ఇటీవల ఓలా సిఇఒ వ్యాఖ్యానించారు. గతంలో కూడా ప్రముఖ సంస్థ అధినేత ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అయితే ఇక్కడ కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తున్నాయని, వాటి వల్ల కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 70గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు కూడా పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 55గంటల కంటే ఎక్కువ పనిచేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా యేడాదికి ఎనిమిది లక్షలమంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యుహెచ్‌ఒ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో మూడొంతుల మంది మధ్య వయస్కులు లేదా అంతకన్నా పెద్దవారేనని తేలింది. అధికగంటలు పని విధానం ఆసియాలో ఎక్కువగా, ఐరోపాలో తక్కువగా ఉన్నది. ప్రపంచంలో తొమ్మిది శాతం కంటే ఎక్కువగా పిల్లలు, పెద్దలు సాధారణం కంటే అధిక గంటలు పనిచేస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వారానికి 47.7 గంటలు పనిచేసే కార్మికులు ఉన్న దేశాల జాబితాలో భారత్ ఏడో స్థానంలో ఉన్నది. మరోవైపు కరోనా తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్చర్ స్టార్ట్ కాగా, ఇంటి నుంచి చేసే వారు సగటున 3.6 గంటలు ఎక్కువ సేపు విధి నిర్వహణలో ఉంటున్నారని తేలింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ గణాంకాల ప్రకారం అధిక పనిగంటల విషయంలో మొత్తం 187దేశాల్లో భారతదేశానిది 136వ ర్యాంకు. భారతీయ శ్రామికులు సగటున యేటా 1660 గంటలు పనిచేస్తూ 2,281 డాలర్ల మేర తలసరి జిడిపి అందిస్తున్నారు. వ్యాపార, పారిశ్రామిక వేత్తలు అధిక పని గంటలకే ఓటు వేస్తున్నారు. 'బాగా తినండి దృఢంగా ఉండి. అలాగే రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఇఒ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా 996 అనే రూల్‌ను ప్రతిపాదించారు. దాని ప్రకారం ఉద్యోగులు వారంలో ఆరురోజుల పాటు ఉదయం 9 గంటల వరకు పనిచేయాలని సూచించారు. ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన సమయంలో ఎలాన్‌మస్క్ కూడా సంస్థ మనుగడ కోసం వారానికి వంద గంటలు పనిచేయాలని ఉద్యోగులకు మెయిల్ చేశారనే చర్చ జరిగింది. ఆరు రోజుల పనిదినాల ఉద్యోగాల్లో వారానికి 79 గంటలు పనిచేస్తే రోజుకు 14 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో ఆరు రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పనిచేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పనిచేయిస్తున్నారనే చర్చ ఉన్నది. వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడంవల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. 35-40 గంటలు పని చేసేవారితో పోలిస్తే, హార్ట్ డిసీజ్‌తో మరణించే ప్రమాదం 17శాతం ఎక్కువని చెబుతున్నారు. సుదీర్ఘ పనిగంటలు అధిక బరువు, ప్రీ డయాబెటిస్, టైప్2 మధుమేహం వంటి ప్రమాదాన్ని కూడా పెంచుతాయని పేర్కొంటున్నారు. వారానికి 69లేదా అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వ్యక్తులు వారానికి 40 గంటలు పనిచేసే వారికంటే తీవ్రమైన నిస్పృహ లక్షణాలను కలిగిఉంటారని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఐటి, టేబుల్ వర్క్ లాంటి ఉద్యోగాలు చేసే వారు పది గంటల కంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టకపోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడిస్థాయి పెరగడం, హార్ట్ ఎటాక్ వచ్చేప్రమాదం ఉంది. పురుషులతో పోలిస్తేమహిళలు అలా అధిక సమయం పనిచేయడం చాలాకష్టం.ఇంటిపనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24 శాతం తక్కువగా ఉంటుంది. •

# పారిస్ పతకాల పట్టికలో మనమెక్కడ?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రపంచ క్రీడ వేదికపై భారత కీర్తి పతాకం ఎగురుతుందని ఆశించాం. ఒలింపిక్స్ క్రీడ సమరంలో బంగారు పతకం లేకుండానే భారత క్రీడాకారులు వెనుదిరిగారు. రెండు అంకెల పతకాలు సాధించి విశ్వవేదిక శిఖర స్థాయిలో క్రీడాకారులు నిలుస్తారని ఆశించాం. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడలో భారత్ 71స్థానంలో నిలువగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు పారిస్‌లో జరిగిన క్రీడలో భారత్ 71వ స్థానంలో నిలిచిందంటే క్రీడ రంగాన్ని ఎలా మన పాలకులు ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుంది. ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు ప్రోత్సహించలేకనా, రాజకీయ క్రీనీడ ఆవరించడం వల్లనా భారత క్రీడలు ఈ స్థాయికి చేరాయన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఐర్లాండ్, నెదర్లాండ్, కెన్యా, హంగేరి, నార్వే, ఉజ్బేకిస్థాన్ లాంటి చిన్నచిన్న దేశాలు పతకాలు సాధించి, పతకాల పట్టికలో అగ్ర భాగాన ఉంటే భారత్ మాత్రం ఆరు పతకాలతో 71వ స్థానంలో ఉంది. అంటే తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా 117 మంది అథ్లెట్లతో పారిస్‌కు క్రీడాకారులు వెళ్లిన అథ్లెట్లలో ఒక్క బంగారు పతకం సాధించని పరిస్థితి. 2020లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన 32వ ఒలింపిక్‌లో ఏడు పతకాలు భారత క్రీడాకారులు సాధిస్తే, పారిస్ 33ఒలింపిక్స్‌లో ఒకటి రజతం, 5 కాంస్యం అంటే ఆరు పతకాలతో భారత క్రీడాకారులు భారత గడ్డపై అడుగు పెట్టారు. 19రోజుల పాటు పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో 205దేశాల అథ్లెట్లు, 32 క్రీడాంశాలు, 35 క్రీడా వేదికల్లో క్రీడలు నిర్వహించారు. 91 దేశాలు పతకాలు సాధిస్తే భారత్ స్థానం 71 అంటే క్రీడాభిమానులను తీవ్ర నిరాశపర్చిందని చెప్పక తప్పదు. పతకాల పట్టికలో 126 పతకాలతో అమెరికా అగ్రభాగాన నిలువగా, 91 పతకాలతో చైనా రెండవ స్థానంలో, 45 పతకాలతో జపాన్ మూడవ స్థానం, 50 పతకాలతో ఆస్ట్రేలియా నాల్గవ స్థానం, 64 పతకాలతో ఫ్రాన్స్ ఐదవ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్ 20, కెనడా 27, ఉజ్బేకిస్థాన్ 13, హంగేరి 19, కెన్యా 11, నార్వే 8, ఐర్లాండ్ 7 పతకాలు సాధించి విశ్వక్రీడ వేదికపై సత్తాచాటాయి.చిన్న చిన్న దేశాల క్రీడల్లో రాణిస్తుండగా 140కోట్ల జనాభా కలిగిన భారత్ క్రీడల్లో అధమ స్థానంలో ఉండటం ఒకింత ఆందోళన కలిగిస్తుంది. ఒక్క స్వర్ణం లేకుండా పారిస్ నుంచి




వెనుతిరగడం అంటే దేశ ప్రజలను తీవ్ర నిరాశ పర్చిందని ఖరాఖండిగా చెప్పాల్సిందే. అథ్లెట్లలో భారత క్రీడాకారులు, నాల్గొవ స్థానంలో నిలువగా 2028లో జరిగే ఒలింపిక్స్‌లో జయభేరి మోగిస్తామన్నా భరోసా ఇవ్వగలరా. జావ్‌లిన్‌త్రోలో నీరజ్ చోప్రా రజితం, రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్ కాంస్యం,షూటింగ్‌లో మనుభాకర్ కాంస్యం,హాకీలోకాంస్యం, షూటింగ్‌లో స్వప్నిలేకుశాల్ కాంస్యం పతకాలుసాధించారు. కేవలం షూటింగ్‌లో మూడు కాంస్య పతకాలు దక్కడం విశేషం. రియో, టోక్యోలో జరిగిన ఒలింపిక్‌లో షూటింగ్‌లో ఒక్క పతకం సాధించలేకపోయినప్పటికీ పారిస్‌లో మూడు పతకాలు సాధించి క్రీడాభిమానుల్లో కాస్త ఉత్తేజం నింపారు. టోక్యో రియోల్లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు టెన్నిస్‌లో మెరిసి పతకాలు సాధించగా పారిస్‌లో నిరాశ పర్చారు. గతంలో కంటే పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడాకారులు ప్రతిభ కనబర్చినప్పటికీ పతకాల పట్టికలో బాగా వెనుకబడిపోయారు.2008, 2012,2016,2021లో అత్యంతప్రతిభ కనబర్చి షూటింగ్‌లో పతకాలు సాధించినట్టుగానే పారిస్‌లో షూటింగ్‌లో ఏకంగా మూడు పతకాలు సాధించారు. అగ్రరాజ్యంగా వెలుగొందుతున్న అమెరికాకు చైనా అన్ని రంగాలలో సవాల్ విసురుతుంది.పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌తో సైతం 40స్వర్ణాలు సాధించి చైనా అమెరికాకు సవాల్ విసిరింది.అమెరికా,చైనా చెరో 40స్వర్ణాలతో మెరిశాయి. జపాన్ 20 స్వర్ణాలు సాధించి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు పతకాలు సాధించి సంతృప్తి కలిగించారా? నిరాశపర్చారా? అన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి.క్రీడల్లో భారత స్థానంలో ఎక్కడుందన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఆసియా క్రీడల్లో రాణించిన తరహాలో ఒలింపిక్ క్రీడల్లో భారత క్రీడ దిగ్గజాలు ఎందుకు రాణించబడలేదని క్రీడ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు.క్రీడారంగానికి నిధులు కేటాయించకపోవడమా? క్రీడాకారులకు నిరంతరం శిక్షణఇవ్వకపోవడం,క్రీడల్లో రాజకీయజోక్యం పెరిగిపోవడం కారణం అన్న చర్చ సాగుతోంది. అన్నిరంగాలకు పాలకులు అంచనాలు పెంచుతారు కాని క్రీడలకు ఎందుకు బడ్జెట్ పెంచరు అన్నప్రశ్నలువ్యక్తం అవుతున్నాయి. రాజకీయ జోక్యం క్రీడల్లో పెచ్చు పెరిగిపోయిందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను తొక్కివేయడం వల్లనే విశ్వక్రీడ పతకాల పట్టికలో దిగువ స్థాయికి పడిపోయాయన్న వాదనలు తెరపైకివస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో సాధించిన పతకాలనుచూసి పాలకులకు కనువిప్పు కలుగుతుందా?140 కోట్లమంది ప్రజలకోసం 42లక్షల కోట్ల బడ్జెట్ అమలుచేసుకున్న ప్రభుత్వం క్రీడారంగానికి ఏమేరకు నిధులు కేటాయించారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. •

# జిల్లాకి గోదావరి జలాభిషేకం..

## రైతన్నకు రేవంతన్న శాశ్విత సాగునీటి భరోసా
## వైరా వేదికగా అన్నదాతల రుణ విముక్తి
## నేడు వైరా బహిరంగ సభకు హాజరవుతున్న సీఎం

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఖమ్మం జిల్లా రైతుల దశాబ్దాల బంగారు కల నేడు నెరవేరబోతుంది. సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభించి,సీఎం రేవంత్ అన్న ఖమ్మం జిల్లా రైతాంగానికి ఈ జిల్లా భూమి తల్లికి గోదావరి జలాలతో అభిషేకం చేయనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జలవనరుల కల్పన చరిత్రలో నేడు ఒక అద్భుతమైన ఘట్టం ఆవిష్కరం కానుంది. గోదావరి జలాలను ఖమ్మం జిల్లా రైతులకు అందించాలని కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో అటు కమ్యూనిస్టు పార్టీలు.... నేడు తమ ఆనందాన్ని వ్యక్తం చేయకుండా ఉండలేవు.. ఒక స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణాలను వైరా వేదిక నుంచే మాఫీ చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమచేసి రైతులందరినీ రుణం విముక్తులుగా ప్రకటించనున్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు వచ్చి వైరాలో జరిగే భారీ బహిరంగ సభలో వాగ్దానాలు చేయడం కాకుండా, చేసిన వాగ్దానాలు పూర్తి చేసి వాటి ఫలితాలను రైతులకు అందించే ఒక సరికొత్త చారిత్రాత్మక సభగా చెప్పవచ్చు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు వైరాలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైరాలో జరిగే బహిరంగ సభకు ఒక ప్రత్యేకత ఉంది రైతులకు సంబంధించిన రెండు లక్షల రుణమాఫీ బహిరంగ సభ వేదికపైనే చేసి రైతుల ఖాతాల్లో డబ్బు జమచేయించి,రైతులకు వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని నూరు శాతం అమలు చేసి రైతులకు కానుకగా ఇవ్వనున్నారు. అదే విధంగా మరో గొప్ప వరం ఏమిటంటే గోదావరి జలాలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించే అద్భుతమైన సంఘటన నేడు ఖమ్మం జిల్లా వైరా వేదికగా ఆవిష్కృతం కాబోతోంది. కృష్ణ జలాలతో ఖమ్మం జిల్లాలో సాగర్ ఎడమ కాలువ ద్వారా 1,30,000 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. అయితే నాగార్జునసాగర్ నిండితే ఈ ఆయకట్టు పరిధిలో పంట పండుతుంది సాగర్ నిండకపోతే ఇక్కడ ఆయకట్టు ఎండుతుంది. దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా సాగర్ ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే గోదావరి జలాలను ఈ ప్రాంతానికి ఇవ్వడం ద్వారా సాగర్ ఆయకట్టులోని భూములతో పాటు ఇంకా నీటి సౌకర్యం లేని లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయొచ్చునని దాదాపు మూడు దశాబ్దాల క్రితమే దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం సిపిఎం, సిపిఐ నేతలు తమ్మినేని వీరభద్రం కూనంనేని సాంబశివరావు వేలాది కిలోమీటర్ల పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో సుదీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా గోదావరి జలాల కోసం తన వంతు పోరాటం కొనసాగిస్తూనే వస్తున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దుమ్ముగూడెం వద్ద రాజీవ్‌సాగర్ రుద్రంకోట వద్ద ఇందిరాసాగర్ పేరుతో భారీ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఈ పథకాల రూపకల్పనకు ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అప్పట్లో వైఎస్‌కు అవసరమైన సమాచారం అందించి ప్రాజెక్టు కోసం కృషి చేశారు. ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ ప్రాజెక్టుపూర్తి అయ్యేందుకు పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ నీటి కోసం జరిగిన కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా జిల్లా రైతాంగమంతా పాల్గొన్న సందర్భాలున్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ప్రాజెక్టుగా ఆ పథకం పేరు మార్పు జరిగి ఆ తరువాత జరిగినపరిణామాలన్నీప్రస్తుతం చూస్తున్నవే...

**రాజీవ్ లింక్ కెనాల్ రూపకల్పన ఒక అద్భుతం**

అయితే ఇందులో ఏన్కూరు నుంచి ఒక లింక్ కెనాల్‌ను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇచ్చే గొప్పవరం రచన చేయడం ఇక్కడ విశేషంగా చెప్పవచ్చు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలతో పాటు డిప్యూటీ సీఎం పొంగులేటి ఈ ముగ్గురు మంత్రులు ఈ జిల్లాకు వరప్రదాయనిగా భావించే గోదావరి జలాలు సత్వరం ఏన్కూరు వద్ద సాగర్ కాలువకు లింక్ చేస్తూ అక్కడ నుండి వైరా రిజర్వాయర్‌లోకి లింక్ చేసే గొప్పకార్యక్రమాన్ని పూర్తి చేయడం వల్లనే సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 1,20,000 ఎకరాల ఆయకట్టుకు శాశ్వత నీటి పరిష్కారం లభించిందని చెప్పవచ్చు. ఈ ఘనతను సాధించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఖమ్మంజిల్లా మంత్రులు ఎంతో శ్రద్ధతో పూర్తి చేసిన ప్రాజెక్టుగా రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పవచ్చు. ప్రస్తుతానికి 1,20,000 ఎకరాలు వైరా రిజర్వాయర్ పరిధిలోని 25వేల ఎకరాలు ఆయకట్టు సాగులోకి రానుండగా, సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొత్తం నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభ చారిత్రకమైన సభగా చెప్పవచ్చు. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటుండగా శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు ఖమ్మం ఎంపీ రాజ్యసభ సభ్యులు ఈ సభలో పాల్గొననున్నారు.

**సీఎం టూర్ సాగుతుంది ఇలా....**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11.45 గంటలకు హైద్రాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12.50గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండల పరిధిలో ఉన్న పూసగూడెం పంపు హౌస్ వద్దకు చేరుకుంటారు. ఒంటి గంట 45 నిమిషాల వరకు ఆయన అక్కడే పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం పంప్ హౌస్ ప్రారంభిస్తారు. అక్కడే మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారు. మధ్యాహ్నం 2.15గంటలకు అక్కడ నుండి బయలుదేరి 2.45గంటలకు వైరా చేరుకుంటారు. కాగా సాయంత్రం 3 గంటల నుంచి 4.30గంటల వరకు రైతు రుణమాఫీ చేసి ఆ తరువాత వైరాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. అనంతరం 4.45కు ఆయన వైరా నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి హైద్రాబాద్ వెళ్తారు.

# ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణ
## ఎవరు ఫ్లాపో మొన్నటి ఎన్నికల్లో ప్రజలు డిసైడ్ చేశారు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** తెలంగాణ ఫ్యూచర్ స్టేట్‌గా ఉండబోతుందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశీ పర్యటన ఫ్లాప్ అయిందని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై మంత్రి స్పందించారు. ఎవరు ఫ్లాపో మొన్నటి ఎన్నికల్లో ప్రజలు డిసైడ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులపై ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తమ విదేశీ పర్యటన విజయ వంతం అయిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలను విదేశీ ప్రతినిధులకు చెప్పా మని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంకపెనీలు ఆసక్తి చూపించాయన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఆలోచనను విదేశీ కంపెనీలు అభినందించాయన్నారు. అమెరికా, దక్షిణ కొరియాలో ప్రతినిమిషాన్ని తెలంగాణ అభివృద్ధి కోసం వినియోగించామన్నారు.

## హైకోర్టుకు చేరిన వ్యవసాయ బదలీల వ్యవహారం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త** :వ్యవసాయ శాఖలో బదిలీలు ఒక ప్రహసనంగా తయారైంది. తప్పుల జాబితాలు, అర్హత ఉన్నా బదిలీకి అవకాశం కల్పించకపోవడం వంటి కారణాలతో బదిలీల వ్యవహారం గందర గోళంగా తయారైంది.దీంతో వ్యవసాయ శాఖలో బదిలీల వ్యవహారం కోర్టుకు చేరినట్లయింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే 42మంది ఉద్యోగులు హైకోర్టు లో పిటీషన్లు దాఖలు చేశారు. సీనియార్టీ జాబితా తప్పుల తడకగా ఉందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని అర్హతలూ ఉండి, బదిలీకి అవకాశం ఉన్నప్పటికీ తమను బదిలీ చేయకుండా వివక్ష చూపుతున్నారంటూ మరికొందరు కోర్టు మెట్లెక్కారు. బదిలీల ప్రక్రియ ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## వచ్చే ఎన్నికల్లో మనదే విజయం: మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈమో సాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయ లేదు. అబద్ధాలు చెప్ప లేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి బ్రతుకులు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చే వాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చే వాళ్లం. మన ప్రభుత్వ హయాం లో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.


**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం-VI (నోటిఫికేషన్)**

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ) ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.2 పెబ్బేర్
(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 13(1) మరియు నిబంధన 19 యొక్క ఉప నిబంధన (1) చూడుము)

**ప్రాథమిక ప్రకటన**

డిస్ట్రిక్ట్ కలెక్టర్ కార్యాలయం ప్రొసీడింగ్స్ నెం.G/889/2024 తేది: 05.08.2024
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) ఆర్.యల్.ఐ.ఎస్.పి.లేఖ నెం.B2/298/2018 తేది: 11.07.2024
జిల్లా రాజ పత్రం నెం.18/2024 తేది: 05.08.2024

తెలంగాణ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా D-23 మైనర్ 28L సబ్ మైనర్ 7L నుండి KM 3.950 కాలువ కొరకు ఎకరములు 1.34 గుంటల భూమి వనపర్తి జిల్లాలో చిన్నంబావి మండలంలో గల అమ్మాయిపల్లి గ్రామ పరిధిలో సేకరించుటకై భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైంది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో గల అమ్మాయిపల్లి ప్రామాణిక కొలతల ప్రకారం ఎకరములు 1.34 గుంటలు. ఈ క్రింది వివరణ షెడ్యూలు ప్రకారం భూసేకరణ వివరాలు ప్రతిపాదించబడినట్లు తెలియజేయనైనది.

**షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | చెట్ల రకం/ సంఖ్య/కట్టడం రకం/విస్తీర్ణం చ.గజాలలో |
|---|---|---|---|---|---|---|
| 1 | 26 | పట్టా | మెట్ట | 0-10 | కుమ్మరి చిలకమ్మ భర్త : నారాయణ ఎ.చిన్నమ్మ భర్త : నాగిరెడ్డి పుల్లయ్య తండ్రి: చిన్న బుచ్చయ్య బి. వెంకటయ్య తండ్రి : నారాయణ జి. శంకరయ్య తండ్రి : ఎల్లయ్య లక్ష్మయ్య తండ్రి : చిన్న బుచ్చన్న రాముడు తండ్రి : చిన్న బుచ్చన్న మిద్దె ఉషానమ్మ భర్త : నర్సయ్య బి. సుందరయ్య తండ్రి : సూరన్న బి.లక్ష్మి భర్త : రాముడు బలరాముడు తండ్రి: పెద్ద ఎల్లయ్య బి. వెంకటయ్య తండ్రి: నారాయణ | లేవు |
| | | | రోడ్డు | 0-04 | రోడ్డు | లేవు |
| 2 | 31 | పట్టా | మెట్ట | 1-20 | పెద్ద పుల్లయ్య తండ్రి : జమ్మయ్య ఎస్.చిన్న పుల్లయ్య తండ్రి : జమ్మయ్య ఎస్.లక్ష్మయ్య తండ్రి : జమ్మయ్య | (24) మామిడి చెట్లు |
| | | | మొత్తం | 1-34 | | |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (నెం. 30/2013)లోని నిబంధన 11(1) ప్రకారం సరసమైన పరిహారం మరియు పారదర్శకత వివరముల కొరకు కార్యాలయం పని సమయములో ఏదైనా పని దినమున జిల్లా కలెక్టర్, వనపర్తి లేదా భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యల్.ఎ.) కార్యాలయం, ఆర్.యల్.ఐ.ఎస్.పి.-II, పెబ్బేర్, Hq.at I.D.O.C Building వనపర్తి యందు భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ తరుపున భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి. II, పెబ్బేర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమిపైకి ప్రవేశించడానికి మరియు భూమిని తనిఖీ చేయడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి లేదా బోర్ వేయుటకు అధికారం మిచ్చుటకు మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవచ్చు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుంచి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏవేని ఋణభారములు సృష్టించుటకు కారణమగుట చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాకూడదు లేదా ముందస్తు అనుమతి లేకుండా నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

2013- భూసేకరణ చట్టంలోని సెక్షన్ 15 అనుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములుగాని/ఆక్షేపణలు గాని, ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరవై) దినములలోగా భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యల్.ఎ.) కార్యాలయం, ఆర్.యల్.ఐ.ఎస్.పి.-II, పెబ్బేర్, Hq.at I.D.O.C Building వనపర్తి గారి ఎదుట అభ్యర్ధనలు చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.యూనిట్-2, పెబ్బేరు | సం/-అదనపు కలెక్టర్, వనపర్తి | సం/-జిల్లా కలెక్టర్ వనపర్తి

DIPR RO.NO: 192/LA/PP/Advt/Pub/2024-25



**తెలంగాణ ప్రభుత్వం**
**కోదాడ మునిసిపాలిటీ :: సూర్యాపేట జిల్లా**
ఇ-మెయిల్: Kodad.mc@gmail.com

నం.E1/38/LRS/15th FC/2024-25 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన** తేది: 13.08.2024

దిగువ సంతకందారులు, కోదాడ మునిసిపాలిటీ యొక్క 15వ FC మరియు LRS క్రింద (02) పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా సమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరుతున్నారు. పనుల సంఖ్య: 02, పని యొక్క ధర: రూ.07.00 లక్షలు. 1) బిడ్ దాఖలు ప్రారంభ తేది: 13.08.2024 సా.04.30 గం. 2) బిడ్ దాఖలు ముగింపు తేది: 17.08.2024 సా.04.30 గం. 3) ప్రైస్ బిడ్ తెరుచు తేది: 17.08.2024 సా.04.31 గం. 13.08.2024 నుండి వెబ్‌పై సైట్ అందుబాటులో ఉంటుంది. పని వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును. తదుపరి వివరాలు మరియు స్పష్టతలను కోదాడ మునిసిపాలిటీ అన్ని పని రోజులలో కార్యాలయ వేళలలో కమిషనర్ లేదా మునిసిపల్ ఇంజనీర్ వారి వద్ద నుండి పొందవచ్చును. కమిషనర్: 8374450356, ME: 8374450357. సం/- కమిషనర్, కోదాడ మునిసిపాలిటీ

DIPR.No.2846-PP/CL/Advt/1/2024-25, తేది: 14.08.2024



**తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధి ఏజెన్సీ**
**(ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY))**

2023-2024 ఆర్థిక సంవత్సరానికి, PMGSY ప్రోగ్రాం నిధులు, పరిపాలనా సంబంధిత వ్యయాల నిధి, మరియు నిర్వహణ నిధులు/పనులు ఆడిటింగ్ కొరకు అంతర్గత ఆడిటర్ల నియామకానికి బిడ్స్ ఆహ్వానానికి ప్రకటన. C&AG తో ఛార్టర్డ్ అకౌంటెంట్ల జాబితా వారి నుండి బిడ్స్ కోరబడుతున్నవి. హైదరాబాద్ ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయంలో బిడ్స్ దాఖలుకు చివరి తేదీ: 20.08.2024 మ.3.00 గం. వరకు. టెక్నికల్ బిడ్ 20.08.2024న సా.4.00గం.కు తెరువబడును. ఫైనాన్షియల్ బిడ్ మా పీలుని బట్టి తెరువబడును.
టెండర్ డాక్యుమెంట్‌లు నిర్దేశిత టెండర్ డాక్యుమెంట్ ఫీజు చెల్లించిన తర్వాత, PMGSY కార్యాలయం నుండి తిన్నగా పొందవచ్చును. టెండర్ డాక్యుమెంట్‌కు "PMGSY ప్రోగ్రాం ఫండ్" పేరిట చెల్లింపు రూ.1000/- చెక్/డిడి ద్వారా చెల్లించవలెను.
తదుపరి వివరాలు ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయం, PR, PMGSY, 2వ అంతస్తు, SRTGN భవన్, ఎర్రంమంజిల్ కాలనీ, హైదరాబాద్ లేదా ఫోన్ నం: 8977718299 లేదా 9440553273 లేదా మెయిల్ : tspmgsybudget@gmail.com నుండి పొందవచ్చును.
సం/-. చీఫ్ ఇంజనీర్ PR, PMGSY, హైదరాబాద్.

DIPR.No.2862-PP/CL/Advt/1/2024-25 తేది: 14.08.2024


# అందరికీ మంచి జరగాలి
## - సినీనటుడు వరుణ్‌తేజ్ దంపతులు



**తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీనటుడు వరుణ్‌తేజ్. లావణ్యత్రిపాఠి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కాలినడకన తిరుమలకు మహేశ్‌బాబు కుటుంబం

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు మహేశ్‌బాబు కుటుంబం నమ్రతతో కలసి బుధవారం రాత్రి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. అలిపిరి మెట్లమార్గంలో వీరంతా నడచివచ్చి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు కొనడం ఎంతవరకు సబబు? ఏపి మంత్రి పార్థసారథి



**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ వ్యవహారంలోమాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు అరెస్టవ్వడంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వానికి కక్ష సాధించాలని ఉంటే వైకాపా నేతలు బయటికి వచ్చి ఈ విధంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. చట్టానికి ఓసీ, బీసీ అని ఉండదన్నారు. ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న తమ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని అగ్రిగోల్డ్ ఫిర్యాదు మేరకే విచారించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ అధికార దుర్వినియోగంతో చట్ట వ్యతిరేకంగా భూములు కొని విక్రయించారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ ఆస్తులు సొంతం చేసుకోవాలని ప్రయత్నించిందని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ వ్యవహారానికి కులం, మతం, రాజకీయ రంగు పులమాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి రాజకీయ కక్షసాధింపు నిర్ణయాలు తీసుకోవద్దని చెప్తున్నారని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఆనాడు జగన్ కక్షపూరితంగా రద్దు చేయించారని మంత్రి పార్ధసారధి వ్యాఖ్యానించారు.

## హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** గతేడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి ఘటన జరిగింది. కార్యాలయంలోని ఫర్నిచర్‌తోల పాటు అక్కడ ఉన్న వెహికిల్స్‌ను కూడా ధ్వంసం చేశారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లంతా వల్లభనేని వంశీ అనుచరులే అన్నది ప్రధాన ఆరోపణగా ఉంది. ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయగా నిందితుల్లో ఎక్కువ మంది మాజీ ఎమ్మెల్యే వల్లభనేనివంశీ పేరు చెప్పడంతో అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాంతో ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును వంశీ ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కక్షపూరితంగా కేసు పెట్టారని వంశీ తరపు లాయర్ వాదించగా దాడి వెనుక మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇక, ఇరువురి వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 20వ తేదీ వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.



కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఎపి మంత్రి కొల్లు రవీంద్ర

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే లైన్‌కు మార్గం సుగమం


## దశాబ్దాల బందరు వాసుల ఆకాంక్షలను నెరవేర్చండి
## ప్రజా రవాణాతో పాటు వాణిజ్య పరంగానూ లాభసాటిగా ఉంటుంది
## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎపి మంత్రి కొల్లు రవీంద్ర వినతి

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి :** బందరు ప్రజల దశాబ్దాల కోరిక అయినటువంటి మచిలీపట్నం రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోనూ దశాబ్దాల ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టారు. మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించింది. ఈ మార్గం పూర్తైతే చెన్నై కలకత్తా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వేస్టేషన్ రద్దీ కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుంది.

## తెలంగాణ మెడికల్, డెంటల్ కళాశాలల్లో స్థానికత వివాదం


**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** తెలంగాణలో మెడికల్, డెంటల్ కళాశాలల్లో ప్రవేశాల కోసం స్థానిక, స్థానికేతర విద్యార్థులకు సీట్ల కేటా యింపుపై వివాదానికి తెలంగాణ వైద్య,ఆరోగ్య శాఖ ముగింపు పలికింది. ఈ కళాశాలల్లో ప్రవేశాల కోసం 2017 నిబంధనల ప్రకారం తెలం గాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఈ ఏడాది జూన్ నెల వరకు మాత్రమే వర్తిస్తాయని అందులో స్పష్టంగా ఉంది. అయితే,ఈ జీవో ప్రకారం స్థానిక అభ్యర్థిగా పరిగణించడానికి రెండు నిబంధనలు ఉన్నాయనీ, దీంతో తెలంగాణకు కేటాయించిన 85శాతం సీట్ల ను తెలంగాణకు చెందిన విద్యార్థులతో భర్తీ చే యాలి.ఈ నిబంధనతో అదనంగా 299 ఎంబీ బీఎస్ సీట్లు, 188 బీడీఎస్ సీట్లు ప్రత్యే కంగా తెలంగాణ విద్యార్థులకు కేటాయిం చబడ్డాయి. జీఓలో ఉన్న నిబంధన స్థానిక స్థితి గురించి స్థానిక ప్రాంతంలో 6వతరగతి నుంచి 12వ తర గతి వరకు చదివినట్లు ఈ జీఓలో కొనసాగించబడిందన్నారు. 5.7.2017న జారీ చేసిన జీఓ నం.114 2.6.2014 వరకు అమల్లో ఉంది.ఈ జీఓ ప్రకారం స్థానిక అభ్యర్థిగా పరి గణించడానికి రెండు నిబంధనలు ఉన్నాయనీ, వాటిలో ఒకటి స్థానిక ప్రాంతంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివితే రెండోది అభ్యర్థి స్థానిక అభ్యర్థిగా పరిగణించబడలేదంటే అందుకు అతను లేదా ఆమె తెలంగాణలో ఏదైనా కోర్సు కనీసం నాలుగు సంవత్సరాలు చదివి, మిగిలిన కాలం ఏపీలోని ఏయూ లేదా ఎస్వీయూ ప్రాంతంలో చదివితే అతను, లేదా ఆమె స్థానికంగా పరిగణించబడతాడు. కాబట్టి అభ్యర్థి తెలంగాణలో ఏదైనా కోర్సు నాలుగు సంవత్సరాలు చదివి మిగిలిన కాలం ఏపీలోని ఆ రెండు ప్రాంతాలలో చదివి ఉంటే అతను లేదా ఆమె తెలంగాణలో స్థానికంగా పరిగణించబడతారు. ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ సెక్షన్ 95 ప్రకారం ఈ సదుపాయం 2.6.24 నుంచి క్రమంగా నిలిపివేయబడుతుంది. కాబట్టి ప్రభుత్వం స్థానికత విషయంలో జీఓ నం.33 తేదీ 19.7.2024ను జారీ చేసి రెండో క్లాజును తొలగించి మొదటి క్లాజును కొనసాగించింది. ఈ ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు చట్ట సలహా తీసుకోబడిందనీ, ఉత్తర్వులు చట్ట విభాగం ద్వారా పరిశీలించబడ్డాయని పేర్కొన్నారు. విద్యార్థి తెలంగాణకు చెందకపోయినప్పటికీ రాష్ట్రానికి కేటాయించిన సీటు తెలంగాణకు చెందిన అభ్యర్థితో భర్తీ చేయబడుతుందని స్పష్టం చేయడం జరిగింది. అయితే, ఈ పేరా ఉమ్మడి ఏపీ, ఎస్వీయు ప్రాంతంలో చదివిన విద్యార్థులకు మాత్రమే వర్తించేదనీ, ఇది పొరుగు రాష్ట్రాలలో చదివిన విద్యార్థులకు వర్తించేది కాదని పేర్కొంది. ఇప్పుడు ఈ సదుపాయం ఉమ్మడి ఏపి, ఎస్వియు ప్రాంతంలో చదివిన విద్యార్థులకు నిలిపి వేయబ డుతుందనీ, ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం స్థానిక ప్రాంతంలో 10సంవత్సరాల విస్తరణ కాలం 2.6.2024న పూర్తవుతుందని తెలంగాణ వైద్య,ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.

## ఎపి టాస్క్‌ఫోర్స్ ఐజిగా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణ
### అనంతపురం జెసి డి.హరిత పోస్టింగ్ రద్దు



**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్త:** సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యూటేషన్ నుంచి ఏపీకి తిరిగి వచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీసు ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కు బాధ్యతలు చేపట్టవల్సిందిగ ఆదేశాలు ఇచ్చింది. గంజాయి డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమరవాణా,విక్రయాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా పోలీసు ఆర్గనైజేషన్‌లో యాంటీ టాస్క్‌ఫోర్స్‌కు ఐజిగా బాధ్యతలను రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం అప్పగించింది.ఇక డి.హరితకు అనంతపురం జేసిగా ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.పలు అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

## ఎపి బిసి సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించండి



బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసిన సంక్షేమ శాఖ అధికారుల సంఘం నేతలు

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధికారులకు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర బిసి సంఘం అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్ కోరారు.ఏపి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి డైట్ మెనూ రూ.600 పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా 2008బాలుర సంక్షేమ అధికారులు 2011బాలికల సంక్షేమ అధికారులకు సంబంధించి గ్రేడ్ వన్ అధికారులుగా సీనియార్టీ ప్రకారం పదోన్నత కల్పించాలని వివరించారు.



బుధవారం విదేశాలనుంచి వచ్చిన సిఎం రేవంత్ మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం

### భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు

**శంషాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పది రోజుల పాటు విదేశీ పర్యటనలో పాల్గొని తిరిగి స్వరా ష్ట్రానికి వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. అమెరికా సౌత్ ఆఫ్రికా దేశాలలో పర్యటించి తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించిన సిఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం ఉదయం శంషా బాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. సిఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులు వచ్చారు. బుధవారం ఉద యం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం కు పార్లమెంట్ సభ్యులు మల్లురవి ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్ మల్‌రెడ్డి రంగారెడ్డి కాలె యా దయ్యలతోపాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. అంతేకాకుండా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌గుప్తా కొడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజుముదిరాజ్ దూడల వెంకటేష్ గౌడ్ జలపల్లి నరేందర్ సం జయ్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్ తొంట అశోక్ తీగల శివ ముదిరాజ్ కోటేష్ గౌడ్ మహేం దర్ ముదిరాజ్ బంగారం కుమార్ కేతా వత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై యువకుని అత్యాచారం

### గర్భస్రావం చేయించిన నిందితుడు

### ఎర్రకుంట తండాలో ఘటన

**శంషాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్రకుంట తండాలో బాలికపై ఘోరం జరిగింది. 14 సంవత్సరాల బాలికపై కన్నేసిన కామాంధుడు ఆమెపై పలుసార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేశాడు. విష యం తెలుసుకున్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ మండలలోని జూకల్ గ్రామానికి చెందిన మన్నె కృష్ణారెడ్డి (27), వ్యవ సాయ పొలం వద్ద బాలిక కూలీగా పనిచేస్తుంది. ఎప్పటినుంచో బాలికపై కన్నేసిన కామాంధుడు గత కొన్ని నెలలుగా బెదిరించి ఆ బాలికపై అత్యా చారానికి పాల్పడుతున్నాడు. దీంతో ఆ బాలిక గర్భవతి కావడంతో పొరుగున ఉన్న కొత్తూరు మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో గుట్టు చప్పుడు కాకుండా గర్భస్రావం చేయించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీ సులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నింది తుడు కృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఓబిసి కన్వీనర్‌గా నియమిస్తే బిసిహక్కుల కోసం పోరాడుతా

### కులగణకోసం 150కోట్లు కేటాయించిన సిఎం: విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** ఓబిసి కన్వీ నర్‌గా అవకాశం కల్పిస్తే దేశం మొత్తం తిరిగి వెనుకబడిన తరగతులకు ఎక్కడ అన్యాయం జరిగినా పోరాడుతానని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ ఎంపి సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ 1931లో కులగణన జరిగిందని మళ్లీ రాహుల్ ఆలోచన విధానంతో సిఎం రేవంత్‌రెడ్డి కులగణ బిల్ అసెంబ్లీలో పెట్టి రూ.150కోట్లు కూడా బడ్జెట్‌లో కేటాయించారని ఆయన కొనియాడారు. ఓబిసి ఎంపిల కన్వీనర్‌గా కొట్లాడి ఐఐటి, ఐఐ ఎంలో రిజర్వేషన్ సాధించానని ఇప్పుడు ఎంతో మందికి విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిం చందని ఆయన తెలిపారు.నాకు రెండుసార్లు ముఖ్యమంత్రి అవకాశం వచ్చినా తీసుకోలేదని ఆయన తెలిపారు.

నాకు పదవులు ముఖ్యంకాదని పార్టీ కోసం పనిచేస్తానని రాహుల్‌గాంధీని ప్రధాని చేయడం నా ఏకైక లక్ష్యం అని ఆయన అన్నారు. మంగళవారం జరిగిన ఏఐసిసి మీటింగ్‌లో సోని యాగాంధీ మల్లికార్జునఖర్గేలు కులగణచేయాలని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు మరోమారు తీర్మానం చేశారని తెలిపారు. బిజెపి మినహా దేశంలోని అన్ని రాజకీయపార్టీలు కులగణకు అనుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు.



డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం-సమాజాన్ని మేలుకొలుపుదాం కళాయాత్ర పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, నరసింహారావు, మారన్న, మల్లేష్ తదితరులు

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రజానాట్యమండలి కృషి హర్షణీయం

### రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాంపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం-సమాజాన్ని మేలు కొలుపుదాం అన్న నినాదంతో ప్రజానాట్యమండలి తమ కళాకారులతో కళా యాత్ర పేరుతో గ్రేటర్ హైద రాబాద్‌లో డ్రగ్స్ నిర్మూలన కృషిలో సందే శాత్మక ప్రదర్శనలు నిర్వహించడం హర్షణీయ మని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కళాయాత్రకు సంబంధించిన పోస్ట ర్‌ను మంత్రి బుధవారం ఆవిష్కరించి మాట్లా డుతూ డ్రగ్స్ ప్రమాదాన్ని విశదీకరించి, ఈ నెల 21 నుండి సెప్టెంబరు 21 వరకు నెల రోజు లపాటు ఉన్నత పాఠశాలలు, కాలేజీలు, కాల నీలు, బస్తీల్లో ప్రజలను చైతన్యపరిచేందుకు రోజు కు మూడు ప్రదర్శనలు ఇవ్వడానికి ముందు కువచ్చి సమాజాన్ని మేలుకొల్పడం స్ఫూర్తి దా యకమన్నారు.ఈ కళాయాత్రలో 20మందికిపై గా కళాకారులు ఉంటారని, నృత్యాలు, నాటికలు, పాటలు తదితర కళారూపాలతో గంటన్నర నిడివి ప్రదర్శనలుంటాయని నాట్య మండలి తెలిపింది. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఆహ్వాన సంఘం సలహాదారులు డి.జి. నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎం.మారన్న, పిఎన్‌ఎం నాయకుడు పి.మల్లేష్, కళాభిమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్

## మోడీ నాయకత్వంలో దేశం సురక్షితం

### మల్కాజిగిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**జహీరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశం సురక్షితంగా ఉందని మల్కాజిగిరి భార తీయ జనతా పార్టీ ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నియో జకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో విభజన గాయాల స్మారక దినోత్సవం సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. ప్రపంచ దేశాలు అబ్బురపడేలా దేశం జిడిపి 11 శాతం నుంచి 5 శాతానికి తీసుకు వచ్చారని రాబోయే రోజుల్లో ప్రపంచ దేశంలో మూడో శాతానికి చేరుతుందన్నారు. స్వతంత్ర విభజన అనంతరం బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లో 20 శాతం ఉన్న హిందువులు ప్రస్తుతం 9 శాతంకు పడిపోయారని, వారిపై మెజార్టీ ప్రజలు అణిచి వేతకు గురి చేస్తున్నారన్నారు. మహానీయుల త్యాగాలతోనే దేశానికి స్వతంత్ర లభించిం దన్నారు. సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షు రాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, గొల్ల భాస్కర్, నౌబ్ జగన్, ఎడ్ల రమేష్, అరుణ కవ్‌లాస్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో సేవలం దిస్తున్న ప్రముఖులకు ఈటల రాజేందర్ శాలువాతో సత్కరించారు.

# స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి

### 11వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క

### వార్షిక రుణప్రణాళిక రూ.2550కోట్లకు అమోదం



బుధవారం స్త్రీనిధి మహిళ సంఘాలతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి అన్ని మంత్రి సీతక్క పేర్కొ న్నారు.బుధవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయం ఆడిటోరియంలో స్త్రీనిధి 11వ సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సీతక్క,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్,ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్త్రీనిధి అధ్యక్షురాలు ఇందిర,స్త్రీనిధి కోశాధికారి సరస్వతిలు వార్షిక రుణ ప్రణాళికను చదవి వినిపిం చారు.ఆర్థి సంవత్సరం 2024-25 కు గాను వార్షిక రుణ ప్రణాళిక రూ.2550 కోట్లుగా సర్వసభ్య సమావేశంలో అమోదించారు. అనంతరం స్త్రీనిధి మేనేజింగ్ డైర్టక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ 2014లో స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్ని అడ్డుకులు వచ్చిన విజయవం తంగా కొనసాగిస్తూ నేడు ఈ స్థాయి చేరుకుందని అన్నారు. నేషనల్ లెవెలో కూడా అవార్డు పొందడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య మాట్లాడుతూ పెదిరక నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పోరాడా లన్నారు. స్త్రీనిధిలో 63 లక్షల మంది సభ్యులు ఉండడం సంతోషకమైందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చూస్తే బతుకమ్మ పండుగ ముందే వచ్చినట్లు ఉందని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ఇప్పటికే మహిళల కోసం మహిళా క్యాంటిన్ ఏ ర్పాటు చేసుకోవడం జరిగిందని ఇలాంటివి మరె న్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుం దని పేదలను ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.



## వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 37వ ర్యాంకు

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** బోధన, పరిశోధన,విస్తరణ విభాగంలో గడిచిన ఏడాది కాలంలో విశ్వవిద్యాలయం చేపట్టిన వినూత్న కార్యక్రమాలకుగాను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో 37వ ర్యాంకును పొందింది. దేశవ్యాప్తంగా 145 వ్యవసాయ,అనుబంధ పరిశోధన సంస్థలు,విశ్వవిద్యాలయాలు ఈ ర్యాంకుల్లో పాల్గొంటే అందులో టాప్-40 సంస్థలకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను ప్రకటిం చింది.ఇందులో వ్యవసాయ విశ్వవిద్యాలయం 37వ ర్యాంకును పొందింది.గత ఏడాది ఎన్ఐ ఆర్ఎఫ్ ప్రకటించిన టాప్ 40 విద్యాసంస్థలలో ప్రొఫెసర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చోటు లభించినప్పటికి ఈ ఏడాది భోదన, పరిశోధనా విస్తరణ కార్యక్రమాలను మెరుగు పరచడం వల్ల జాతీయస్థాయిలో ర్యాంకు సాధిం చగలిందని వెల్లడించింది.

## సివిల్ సప్లయ్‌శాఖలో క్యాడర్ కోసం పునర్ వ్యవస్థీకరణ

### కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పౌర సరఫరాల శాఖ సంస్థాగతంగా క్యాడర్‌స్ట్రెంథ్‌ను పునర్ వ్యవస్థీకరణ చేయడంతో పాటు 33జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించినందుకు పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. బుధవారం పౌరసరఫరాల సిబ్బంది డిఎస్ చౌహన్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. 2017 నుంచి పదోన్నతలు పెండింగ్‌లో ఉన్నాయని 33 జిల్లాలకు అనుగుణంగా క్యాడర్ స్ట్రెంథ్ రూపకల్పన చేయడంతో కొత్తగా ఉద్యోగ అవకాశాలు యువతకు ఏర్పడే అవకాశం కూడా ఉందని కమీషనర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొన్నారని సివిల్‌సప్లయ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ నాయకుడు గోపినాథ్ తెలిపారు. సుమా రు 160 ఉద్యోగులకు పదోన్నతలతో ఉద్యోగ తృప్తి కల్పించారని అంతే కాదు జీత భత్యాలలలో ఎదుగదల వల్ల ఆర్థిక పరమైన ప్రయోజనం కూడా పెరగడం వల్ల ఉద్యోగుల కుటంబాల్లో కూడా సంతోషాలు నింపారని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి ఫలితంగా దశాబ్దకాలంగా నలుగుతున్న పదోన్నతుల సమస్య తీరిందని తెలిపారు. సివిల్‌సప్లయ్ క్యాడర్ స్ట్రెంథ్ రూప కల్పనతో ఇక పొరుగు శాఖలు డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహించాల్సిన అవసరం లేదని, సివిల్ సప్లయీస్ శాఖ అవసరాల కోసం ఉద్యోగులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



బుధవారం పౌరసరఫరాలశాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను అభినందిస్తున్న సిబ్బంది



బుధవారం అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి,చిత్రంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ తదితరులు

## నగరాభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభు త్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో హైద రాబాద్ నగరాభివృద్ధికి నిధుల కేటాయింపులో పూర్తిగా విస్మరించిందని కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శిం చారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లోని అజార్‌గల్లీ జాంబవి నగర్, బాపూజీనగర్, బాప్టిస్ట్ చర్చ్ వీధిలో రూ. కోటి నిధులతో నిర్మించితలపెట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ముషీ రాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్‌గౌడ్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు. మంత్రి కిషన్‌రెడ్డిమాట్లాడుతూ నగర ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంచెందిందని ఆరోపించారు. ముషీరాబాద్‌ఎమ్మెల్యే ముఠాగోపాల్‌మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తంమంజూరైన నిధులను సైతం ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించు కోవడంలేదని విమర్శించారు. స్థానిక బాపూజీ నగర్‌మహిళలు వివిధ సమస్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, జిహెచ్ ఎంసి డిఎంసి ఖాదర్ మోయినోద్దీన్, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ గీతాకుమారి, ఏఈ మురళీ, చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం మోహన్‌రాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దాసునాయక్, బిఆర్ఎస్ ముషీరాబాద్ మీడియాఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ సుందర్‌గౌడ్, శంకర్‌రావు, బిజెపి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినా రాయణ, కంచికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** విద్యావ్య వస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారణంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధ వారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యంతో విద్యావ్యవస్థ అధ పాతా ళానికి తీసుకెళ్లాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన యూనివర్సిటీలు నేడు అట్టడుగు స్థాయికి దిగజారాయన్నారు. నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్‌లో తెలంగాణ విశ్వవి ద్యాలయాలు అట్టడుగు స్థాయిన నిలచా యన్నారు. 100లోపు ర్యాంకింగ్ జాబితాలో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా లేద న్నారు.యూనివర్సిటీల్లో 2400 ఖాళీ పోస్టులు ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ పది సంవ త్సరాల పాలనలో ఒకసారి మాత్రమే నామ మాత్రంగా నియామకాలు జరిపిందన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వా న్నంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్ప టికైనా మేల్కొనకపోతే తగిన బాధ్యత వహిం చాల్సి వస్తుందన్నారు.

## ఆర్టీసీ డిపోలు ప్రైవేటు పరమంటూ ప్రచారం

### అవాస్తవమంటూ ఖండించిన టీజీఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యా ప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్‌పరం చేస్తున్నా రంటూ జరుగుతున్న ప్రచారంపై టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. ఆ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదంటూ ఖండించింది. ఈమేరకు టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఈవీ పాలసీ ప్రకారమే పర్యా వరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తున్నదని పేర్కొన్నారు. 2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం కింద 500 ఇంటర్ సిటీ బస్సులను టెండర్ ద్వారా జేబీఎం కంపెనీకి ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 48 ఈ సూపర్ లగ్జరీ బస్సులు ప్రస్తుతం రాగా, వాటిలో 35 కరీంనగర్ 2 డిపోకు, 13 నిజా మాబాద్ 2కు సంస్థ కేటాయించడం జరిగిందనీ ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం అవసరమైన చార్జింగ్ స్టేషన్ల నిర్మాణం డిపోల్లో పూర్తి కాకముందే వా టిని త్వరలోనే ప్రారంభించేందుకు యాజ మా న్యం ఏర్పాటు చేస్తోందని వివరించారు.

# చిల్లర రాజకీయాలు మానుకోండి

### రైతులను అన్ని విధాలుగా మోసగించిన బిఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



బుధవారం సభావేదిక వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**వైరా, ఆగస్ట్14,ప్రభాతవార్త:** కెసిఆర్ పాలన వలన రాష్ట్ర మొత్తం చిన్నాభిన్నమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. గత పదేళ్ల పాటు సాగిన అస్తవ్యస్త పాలన వలన రైతులను అన్ని విధాలుగా మోసం చేశారని అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని సభ వేదిక ఏర్పాట్లను తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం పరిశీలించారు. అనం తరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఏ మాత్రం సిగ్గుఎగ్గు లేకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేసి ఇప్పుడు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి కాకముందే 42లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్లతో రూ.2లక్షలు రుణమాఫీ గురు వారంతో అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులకు వచ్చి 9 నెలలు కూడా కాకముందే బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలను పట్టిచుకోమని తుమ్మల స్పష్టం చేశారు. ఐదేళ్ల ముందు రైతులు రుణాలను మాఫీ చేయలేని నాయకులు ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని యద్దేవా చేశారు. రైతులను రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదని తుమ్మల నాగేశ్వ రరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్, సిపి సునీల్‌దత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు శీలంవెంకటనర్సిరెడ్డి, రాష్ట్ర పిసిసి కార్య దర్శి కట్లరంగారావు, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బలిదానాల స్ఫూర్తిగా దేశసమగ్రతకు పాటుపడాలి: జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 14,ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానం స్ఫూర్తిగా ఈ దేశసమగ్రత కోసం మనం నిరంతరం అకింతభావంతో పనిచేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాజీవ్‌జ్యోతి యాత్ర గాంధీభవన్ చేరుకోగా టిపిసిసి వర్కింగ్ ప్రసి డెంట్ జగ్గారెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనీల్ యాదవ్, వి.హనుమంతరావు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు కుమార్‌రావు, ఫిషరీకార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, గజ్జిభాస్కర్, అల్లంభాస్కర్ భవానిరెడ్డిలు స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాజీవ్ ఇందిరా ఆలోచన విధానంతో ప్రజాపాలన కొనసాగు తోంద న్నారు. సీనియర్ నాయకుడు హన్మంత రావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ 18ఏళ్ళకే ఓటు హక్కుకల్పించారని గుర్తుచేశారు. నరేంద్రమోడీ బిసి అంటాడు కానీ ఏనాడు బిసిలకు ఏమీచేయలేదని రాజీవ్‌గాంధీ టెలిఫోన్ సర్వీస్‌ను మెరుగుపరిచాడని అన్నారు. రాహుల్ గాంధీ పిఎం అయితే బడుగులకు న్యాయం జరుగు తుందని రాజీవ్‌గాంధీ వలే ప్రజల్లో నాయకుడిగా ఎదుగుతున్నారని ఆయన అన్నారు. రాజీవ్ జ్యోతి ఆర్గనైజర్ దొరై అయ్యార్ మాట్లడుతూ కెసిఆర్ ప్రజలను మోసం చేశారని అన్నారు. రేవంత్‌నాయకత్వంలో తెలంగాణ ముందుకు పోతుందని చెప్పారు. రాజీవ్‌గాంధీ జ్ఞాపకాలను పదిలంచేసుకోవడానిక ఆయన స్ఫూర్తిగాశాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు యువత సాగాలని ఆయన కోరారు. ఈనెల 20న ప్రియాంక, రాహుల్,సోనియాగాంధీలకు జ్యోతి అందజేస్తా నని ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ మమతాబెనర్జీ వంటి నాయకులను యువజన కాంగ్రేస్ నాయకులుగా ఎదిగేందుకు ప్రోత్సహించారని అన్నారు.

## మానవ రహిత సబ్‌స్టేషన్లు ప్రారంభం

### విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి వరుణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పరిధిలో పూర్తి సాంకేతికతను ఉపయోగిస్తూ మానవ రహిత సబ్ స్టేషన్‌లను ప్రారంభించినట్లు ఆ సంస్థ సిఎండి కె వరుణ్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లోని ఏజేమిల్స్ సబ్ స్టేషన్, హన్మకొం డలోని నక్కలగుట్ట సబ్ స్టేషన్‌లను ప్రయోగా త్మకంగా మానవ రహిత విధానాన్ని అందు బాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో సెప్టెంబరు నెలాఖరు నాటికి హన్మకొండ, వరంగల్‌లో దాదాపు 20 సబ్ స్టేషన్లను మానవ రహిత స్టేషన్లుగా మార్చ నున్నట్లు చెప్పారు. సబ్ స్టేషన్‌కి సంబంధించిన ప్రతీ సమాచారం కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న స్కాడా సెంటర్ (సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజేషన్)కు వస్తుందన్నారు. అక్కడ ఉన్న టెక్నికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఈ సబ్ స్టేషన్ల నిర్వహణను పర్యవేక్షిస్తుంటారని వివరించారు. ఈ సబ్ స్టేషన్ల వల్ల మాన తప్పిదాలను చాలా వరకూ నియంత్రించవచ్చన్నారు.

# రికార్డు స్థాయిలో రూ.36వేల కోట్లు!

## అమెరికాలో రూ.31,502 కోట్లు

## దక్షిణ కొరియాలో రూ.4,500 కోట్లు

## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

## 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు

## విజయవంతమైన సిఎం రేవంత్ విదేశీ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు13:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూలేనివిధంగా తెలంగాణకు భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి, అమెరికా పర్యటనలో రూ.31,502 కోట్ల పెట్టుబడులు రాగా, చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ స్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ. 4,500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో అమెరికా,దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఆయా రంగాల్లో కొత్త సంస్థలు,కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులకు లైన్ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.

తాజాగా అమెరికా,దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36వేల కోట్ల ఒప్పదాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.76,232 కోట్ల మేర పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకోవటం సరికొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలోనే పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ప్రధానంగా అటోమోటీవ్‌చ,ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్,ఇంధన స్టోరేజీ,టెక్స్ టైల్ రంగాలపై దృష్టి సారించింది. వీటితో ప్రపంచంలో దక్షిణ కొరియాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు,సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి,రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు.రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చే కంపెనీలకు ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది. హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటీవ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కంపెనీ కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందని అన్నారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

అందుకు అవసరమయ్యే 10 ఎకరాల స్థలాన్ని ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సమ్మతించే లేఖను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి యంగ్‌వన్ చైర్మన్‌కు అందించారు.

కాస్మెటిక్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియా ప్రత్యేక స్థానం ఉంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మెటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్సేందుకు పరస్పర సహకారం కోరారు. తెలంగాణలో వీటీ తయారీకి ఉన్న అవకాశాలు,సాధ్యాసాధ్యాలు అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ ఫార్మా కంపెనీ రూ.200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ కంపెనీ ఎల్‌ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్‌తో పాటు రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ.100 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది, చావి కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ చార్జింగ్ ఇన్‌ఫ్రాని తయారు చేయనున్నట్లు ప్రకటించింది.

ఎల్ఎస్ గ్రూప్,పోస్కో,ఎల్జీ,శామ్‌సంగ్ సీ అండ్ టీ,శామ్‌సంగ్ హెల్త్‌కేర్,క్రాఫ్టన్,యూయూ ఫార్మా,జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా ఎంచుకోవాలని ఆహ్వానించారు. పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్,హాన్ రీవర్ ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఆ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు,వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఇటీవలి ఒలింపిక్స్ విజేతలెందరినో ఈ యూనివర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

# ఎస్‌బిఐ, పిఎన్‌బిలో లావాదేవీలు నిలిపివేత

## కర్ణాటక సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయం





**బెంగళూరు, ఆగస్టు 15:** భారతీయ స్టేట్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లకు సంబంధించి అన్ని లావా దేవీలను నిలిపివేయాలని కర్ణా టకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం సంచలన నిర్ణయం ప్రకటించింది. ఎస్‌బిఐ పంజాబ్‌నేషనల్ బ్యాంకుల్లో ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆ బ్యాంకుల్లో ప్రభుత్వానికి సం బంధించిన అన్ని ఖాతాలను మూసివేయాలని అన్ని శాఖలను బుధవారం ఆదేశించింది.రాష్ట్రప్రభుత్వానికి సంబందించిన అన్ని శాఖలు, సంస్థలు, కార్పొరేషన్లు, బోర్డులు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థలు ఈ బ్యాంకులనుంచి తమ డిపాజిట్లు పెట్టు బడులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ ఆర్థికశాఖ ఉత్తర్వులు విడుదలచేసింది. అలాగే ఈ బ్యాం కుల్లో కొత్త డిపాజిట్లు లేదా పెట్టుబడులు కూడా పెట్ట వద్దని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీచేసింది. ఈ బ్యాంకుల్లో రాష్ట్రప్రభుత్వ నిధుల్లో అవకతవకలు, అనధికారలావాదేవీలు జరిగినట్లు ఆరోపణలువచ్చిన క్రమంలో సిద్ధరామయ్య ప్రభు త్వం ఈనిర్ణయం ప్రకటించింది.

# 1027 మందికి విశిష్ట శౌర్య సేవా పతకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంశాఖ వివిధ విభాగాల్లో విశిష్ట సేవ లందించిన పోలీస్ అధికారులకు శౌర్యపతకాలనుప్రకటించింది. ప్రజల ఆస్తులు పరిరక్షణలోను, నేరాలను నిరోధించడం,నేరస్తులను సాహ సోపేతంగా అరెస్టుచేసేందుకు విధినిర్వహణలోప్రదర్శించిన శౌర్యం తెగువాధారంగానే రాష్ట్రపతి శౌర్య పతకం, శౌర్యపతకాలను అంది స్తారు. గొలుసు దొంగలను పట్టుకోవ డంలోప్రాణాలకు తెగించి తీవ్ర గాయాలపాలయినా వారిని వదల కుండా పట్టుకున్న తెలంగాణ హెడ్ కానిస్టేబుల్‌చదువు యాద య్యకు రాష్ట్రపతి శౌర్యపతకం లభించింది. మొత్తం 1037 పతకా ల్లో శౌర్యప తకాలు 213వరకూ ఉన్నాయి. వీటిలోపోలీసు సిబ్బం దికి 208 వరకూ దక్కాయి. జమ్ము కాశ్మీర్ పోలీస్‌శాఖలో 31 మందికి, ఉత్తరప్రదేశ్ పోలీస్ సిబ్బంది 17 మందికి, మహారాష్ట్ర 17, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 15 మందికి మధ్యప్రదేశ్‌కు చెందిన 12 మందికి జార్ఖండ్, పంజాబ్, తెలంగాణ నుంచి ఏడుగురుచొప్పున అందాయి. అలాగే సిఆర్‌పిఎఫ్‌కు చెందిన 53 మందికి, ఎస్ఎస్‌బికి చెందిన 14 మంది, సిఐఎస్ఎఫ్‌కు చెందిన 10 మందికి బిఎస్ఎఫ్ నుంచి ఆరుగురు మిగిలిన పతకాలు ఇతర రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు, సిపిఎఫ్‌లకు చెందిన సిబ్బందికి మరికొన్ని పతకాలు లభించాయి. ఢిల్లీఅగ్నిమాపక శాఖ సిబ్బందికి మూడు, జార్ఖండ్‌కు ఒకటి, ఉత్తరప్రదేశ్ హోంగార్డు, సిడి విభాగంలో ఒకరికి శౌర్యపతకాలులభించాయి. రాష్ట్రపతి శౌర్యపతకం ఒకటి లభిస్తే శౌర్యపతకాలు 213 దక్కాయి. రాష్ట్రపతి విశిష్ట సేవాపతకం పిఎస్ఎం 94, ప్రతిభా పూర్వక సేవా పతకం ఎంఎస్ఎం 729 పతకాలు వివరాలను కేంద్రం ప్రకటించింది. విధినిర్వహణలో అందించిన విశిష్టసేవలకుగాను రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం విలువైనసేవలకుగానుప్రతిభాపూర్వక సేవాపతకం ఇస్తారు. 94 రాష్ట్రపతి విశిష్ట సేవాపతకాల్లో 75 మంది పోలీసులకు, ఎనిమిది అగ్ని మాపక సిబ్బంది, ఎనిమిది సివిల్ డిఫెన్స్ హోంగార్డు సేవలు, మూ డు కరెక్షనల్ సేవలకు దక్కాయి. 729 ప్రతిభాపూర్వక సేవా పతకాల్లో 624 పోలీసులకు, 47 అగ్ని మాపక దళం, 47 సివిల్ డిఫెన్స్, అండ్‌హోంగార్డు సర్వీస్, 11 కరెక్షనల్ సేవలకు అందించినట్లు కేంద్రహోంశాఖ ప్రకటించింది.

# రేపు శ్రీహరి కోట నుండి ఎస్ఎస్ఎల్వి - డి3 ప్రయోగం

## ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు


షార్‌లో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి - డి3 రాకెట్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 14, ప్రభాతవార్త** శ్రీ హరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు పేర్కొంటున్న ఎస్ఎస్ఎల్‌వి - డి3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ ఎత్తులో ప్రవేశ పెట్టడానికి ఇస్రో ఈ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను రూపొందించింది. ఈ తరహా రాకెట్ ప్రయోగం ఇది మూడవది, ఈ రాకెట్ ద్వారా 175.5 కిలోల బరువున్న భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ - 08తో పాటు ఒక డెమోసాట్‌ను భూమికి 475 కిలో మీటర్ల దూరంలో ప్రవేశ పెట్టనున్నారు. ఇందులో మూడు శక్తివంతమైన ఉపకరణాలు కూడా అమర్చి ఉన్నారు. ఏడాది పాటు ఈఓఎస్ - 08 ఉపగ్రహం భారత దేశానికి సేవలు అందించనుంది. వాతావరణ మార్పు చేర్పులు పసిగట్టడం దీని ప్రత్యేకత. ఇదిలా ఉంటే మూడు ఘన ఇంధన దశలతో నిర్మితమైన ఎస్ఎస్ఎల్వి - డి3 రాకెట్ 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వెడల్పు కలిగి ఉంది. శ్రీ హరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుండగా ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ దగ్గర ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే షార్‌ను చేరుకున్న ఆయన గురువారం ఉదయం శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ ఆవరణంలో జరిగే 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటున్నారు. ఇస్రో చైర్మన్, డిఓఎస్ సెక్రటరీ హోదాలో ఆయన తొలిసారి షార్‌లో జాతీయ జండాను ఎగురవేసి పెరేడ్‌లో పాల్గొంటున్నారు. షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్ ఇతర ప్రముఖులు కూడా హాజరు కానున్నారు. ఆ తరువాత సూళ్లూరుపేటలో జరిగే సతీష్ ధావన్ మెమోరియల్ ఆసుపత్రిలో ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు చేస్తారు. ప్రయోగానికి 6.30 గంటల ముందు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. సుమారు 17 నిమిషాలు అంతరిక్షంలో ప్రయాణించి రెండు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశ పెట్టాల్సి ఉంది.

# ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు

# అందేలా చర్యలు తీసుకోండి

## నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు

## 26వ రోజు ఎపి మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విజ్ఞప్తులు

**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న "ప్రజాదర్బార్"కు వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషిచేయాలని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిబ బ్బందని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 26వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ కష్టాలను విన్నవించారు. భూఅక్రమణ సమస్యలపై



బాధితుల నుంచి ఫిర్యాదుల ఎక్కువగా వస్తుండంతో సంబంధిత శాఖతో సమన్వయం చేసుకుంటూ పరిష్క రించాలని సిబ్బందికి సూచించారు. --కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి లేఖను మంత్రి నారాలోకేష్‌కు అందజేసిన పోస్టల్ అధికారులు ప్రజల్లో దేశభక్తిని పెంపొందిం చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా 3.0 కార్య క్రమంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పంపిన లేఖను,జాతీయ జెండాను మంగళగిరి సబ్ డివిజన్ పోస్టాఫిస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.రాధాకృష్ణ మూర్తి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. దీంతోపాటు ఆగస్టు 15న గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన నున్న మంత్రి నారా లోకేష్ కు మంగళగిరి ఎమ్మార్వో ఆహ్వాన పత్రికను అందజేశారు. --ఉన్నత చదువుల కోసం సర్టిఫికేట్లు అందేలా చర్యలు తీసుకోండి గత వైకాపా ప్రభుత వ్వం ఫీజు రీయింబర్స్‌మెర్ బకాయిల కారణంగా తన డిప్లొమా సర్టిఫికెట్లు నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలోనే ఉండిపోయాయని,ఉన్నత చదువులు కోసం సర్టిఫికేట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గంలోని ఆత్మకూరుకు చెందిన చల్లపల్లి జగదీష్ విజ్ఞప్తి చేశారు. పీజీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.వేణు విజ్ఞప్తి చేశారు. కాజా గ్రామంలో ఉన్న తన 20సెంట్ల వ్యవసాయ భూమిని అడంగల్,1బిలో నమోదుచేయాలని మోదుగుల శేషుబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని చెందిన వి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నిన్న ప్రజాదర్బార్ లో విన్నపం.. నేడు ఎపి సిఎం చేతుల మీదుగా ప్రోత్సాహకం

**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎకే స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికై ఇద్దరు ప్రతిభా వంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూత నిచ్చి అండగా నిలిచారు.ఆ బాలికలిద్దరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయంతోపాటు ల్యాప్ టాప్ లను అందజేశారు.ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ఐఐటి,మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్యతేజశ్రీ,రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎకే స్ఛేంజ్ ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీ పడగా,దేశవా వ్యప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు.అందులో రాష్ట్రం తరుపున తేజశ్రీ,ప్రదీప్తి ఎంపికయ్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హోప్కిన్స్‌కు,ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్‌లో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు.పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజాదర్బార్‌లో తేజశ్రీ తల్లి వినతిపత్రం సమర్పించింది.విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరిని బుధవారం సెక్రటేరియట్‌కు పిలిపించి అభినందనలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెరో రూ.1లక్ష ఆర్థికసాయం, ల్యాప్‌టాప్ లను అందించారు.

# సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్-1ప్రారంభానికి సిద్ధం

## ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

## అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన పాయం కలెక్టర్ ఐటీడీఎ పీఓ


అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఏర్పాట్లను పరిశీలిస్తున్న పాయం ఐటీడీఎ పీఓ

**అశ్వాపురం,ఆగస్టు14,ప్రభాతవార్త:** మండలపరిధిలోని బిజి కొత్తూరు సమీపంలోని సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్-1ను నేడు(గురువారం)ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించనున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్వంచ మండలంలోని పూసుగూడెం సమీపంలో నిర్మించిన పంప్‌హౌజ్-2 ను ప్రారంభించనున్న నేపథ్యంలో గోదావరి జలాలను అక్కడికి తరలించేందుకు పంప్‌హౌజ్-1వద్ద బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పంప్‌హౌజ్‌ను సందర్శించి ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. వాస్తవానికి జూన్27న ట్రయల్ రన్ పూర్తిచేశారు. జులై13న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ గృహనిర్మాణ పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంప్‌హౌజ్-1 సందర్శించారు.ప్రస్తుతం లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలుస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా మంత్రులు ముఖ్యమంత్రిని ఒప్పించి లింక్‌కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్‌లో కలిపేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అందులో భాగంగానే బుధవారం ఇరిగేషన్ అధికారులు పంప్‌హౌజ్-2 మరియు పంప్‌హౌజ్-3ట్రయల్ రన్‌లు విజయవంతంగా పూర్తి చేశారు.పంప్‌హౌజ్-1వద్ద చేసిన ఏర్పాట్లపట్ల ప్రజాప్రతినిధులు అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య పార్టీ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒరుగంటి రమేష్‌ఇరిగేషన్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో 8యేళ్ల బాలిక కిడ్నాప్

## గంట వ్యవధిలో రక్షించిన పోలీసులు: నిందితుడి అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 14 ప్రభాతవార్త:** స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న ఓ ఏనిమిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పిన నిందితుడు బాలికను కిడ్నాప్ చేశాడు. స్కూల్ నుంచి బాలిక ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే స్పందించిన పోలీసులు గంట వ్యవధిలో బాలికను రక్షించారు. బాలిక కిడ్నాప్‌కు గురైన ప్రాంతం నుంచి కొద్ది దూరంలోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు బాలికను క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం శేరిలింగంపల్లి పరిధిలోని రాయదుర్గంలో తన తల్లిదండ్రులతో నివాసం ఉండే ఓ 8ఏళ్ల బాలిక రాయదుర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతుంది. కాగా రోజు మాదిరిగానే బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన బాలిక తిరిగి సాయంత్రం 3.30 ప్రాంతంలో పాఠశాల వదిలిపెట్టిన తరువాత ఇంటికి బయలుదేరింది. రాయదుర్గం ప్రభుత్వ పాఠశాలకు సమీ పంలోనే బాలిక ఇళ్లు ఉండడంతో రోజు నడుచుకుంటూ ఇంటికి వెళ్తుంది. రోజు మాదిరిగానే బాలిక ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, ఓవ్యక్తి బాలికను ఇంటి వద్ద వదిలిపెడుతానని, టెడ్డీబేర్, చాక్లెట్లు కొనిస్తానని మాయ మాటలు చెప్పాడు. నిందితుడి మాటలు నమ్మిన బాలిక అతనితో పాటు వెళ్లింది. బాలికను మాయమాటలతో నమ్మిం చిన నిందితుడు కిడ్నాప్ చేసి ఖాజాగూడకు తీసుకువచ్చాడు. మరోవైపు పాఠశాల వదిలిన తరువాత బాలిక ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు పాఠశాలకు వచ్చి విచారించారు. బాలిక కనిపించకుండా పోవడంతో వెంటనే స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. రాయదుర్గం పోలీసులు వెంటనే స్పందించి సిసి కెమెరాల ఆధారంగా బాధిత బాలిక ఓ వ్యక్తితో వెళ్లినట్లు గుర్తించారు. సిసి కెమెరాలను అనుసరించి ఖాజాగూడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని ఖాజాగూడలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# 17న ఢిల్లీకి సిఎం

## త్వరలో పిసిసి, నామినేటెడ్ పదవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు15:** మంత్రివర్గ విస్తరణ,పిసిసి అధ్యక్షుడి ఎంపిక, కార్పోరేషన్ల చైర్మన్ల నియామకం,మరికొందరు ఎమ్మెల్యేల చేరికలపై త్వరలో ఉత్కంఠ వీడనుంది.విదేశీ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి రావడంతో పదవులు భర్తీలో కదలిక రానుంది. ఈ మేరకు ఈనెల 17న సిఎం ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. శ్రావణమాసంలో పిసిసి చీఫ్ నియామకం,కేబినెట్ విస్తరణ పూర్తి చేయాలని ఇప్పటికే పార్టీ అగ్రనేతలు రేవంత్‌కు సూచించారు. దీంతో ఢిల్లీ పెద్దలతో సిఎం సమావేశంలో ఆయా అంశాలపై చర్చలు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, పిసిసి అధ్యక్ష పదవి కోసం పార్టీలో గట్టిపోటీ ఉంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి ఎంపీ బలరాంనాయక్,ఎస్సీల నుంచి ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్,బీసీల నుంచి పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పోటీ పడుతున్నారు.

# స్కిల్ వర్సిటీపై గెజిట్ నోట్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు14:** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాన ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషనన విడుదల చేసింది. ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును అదే రోజు అసెంబ్లీ ఏకగ్రీవంగా అమోదించింది. గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో న్యాయశాఖ బుధవారం గెజిట్ జారీ చేసింది.

# వినేశ్‌ఫొగట్ అప్పీలు డిస్మిస్

**పారిస్, ఆగస్టు 14:** రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌కు భారీ షాక్ తగిలింది.రజతపతకం కోసం చేసిన ఆమె అప్పీలును కోర్టుఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ తిరస్కరించింది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిర్ణయాన్ని సమర్థించాలని కాస్ నిర్ణయించింది. కాగా రజతపతకం వస్తుందని ఆశించిన వినేశ్‌తోపాటు భారత్‌దేశం మొత్తానికే నిరాశ ఎదురయింది.

కాగా వినేశ్‌ఫొగట్ నిర్ణయంపై మూడుసార్లు తీర్పు వాయిదాపడగా ఆగస్టు16న తీర్పు వెల్లడిస్తామని క్రీడలమధ్యవర్తిత్వం కోర్టు చెప్పింది.




# 'ఆయ్' ప్రి రిలీజ్ ఈవెంట్

నార్నే నితిన్, నయన్ సారిక లు హీరో హీరోయిన్లు జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో అల్లుఅరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడు నిర్మాతలుగా వస్తోన్న చిత్రంఆయ్. ఈ సినిమాకు అంజి కె మణిపుత్ర దర్శకత్వం వహించారు. నేడే ఈ చిత్రం విడుదల. ఈ నేపథ్యంలో ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నిఖిల్, హీరోయిన్ శ్రీలీల ముఖ్య అతిథులుగా విచ్చేసి బిగ్ టిక్కెట్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఆయ్ సినిమాను ఆగస్టు 15న సాయంత్రం రిలీజ్ చేయబోతోన్నాం. మా ఈవెంట్‌కు వచ్చిన నిఖిల్, శ్రీలీలకి థాంక్స్, కొడితే పది మంది కింద పడే కథ కాదు కదా? అని అడిగాను. ఏ ఫ్యామిలీనుంచి వచ్చినా ఎవరి కష్టం వారు పడాలి అని ఎన్‌టిఆర్ అన్నారట. అలా నితిన్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, స్వయంభు షూటింగ్ వల్ల బయటకు రాలేకపోతోన్నాను. సోషల్ మీడియాలో ఆయ్ సందడి ఎక్కువగా కనిపిస్తోంది. రోడ్డు మీదే ఫుడ్ తింటూ నితిన్ ప్రమోట్ చేశారు. ఓ మంచి సినిమా,యంగ్ టీం ముందుకు వచ్చినప్పుడు సపోర్ట్ చేయాలని ఇక్కడకు వచ్చాను. జాతిరత్నాలు, మ్యాడ్, బేబీమేకర్లు ఇక్కడకువచ్చారు. చిన్నచిత్రం కూడా వందకోట్లు కొల్లగొట్టొచ్చని నిరూపించారు. ఆయ్ కూడా ఆ కోవలోనే బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. శ్రీలీల మాట్లా డుతూ, నితిన్ మ్యాడ్ చిత్రం నాకుచాలా ఇష్టం. ఆయ్ చిత్రంలో హ్యూమర్ చాలాఉందని అర్థంఅవుతోంది. నాకు ఇలాంటి చిత్రాలే చాలాఇష్టం. అందుకే అనుదీప్‌తో నెక్స్ట్ సినిమా ఎప్పుడు అని అడుగుతుంటాను. గోదావరి ప్రాంతం, ఆ యాస అంటే నాకు చాలా ఇష్టం. నార్నే నితిన్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన సాయి రాజేష్, ఎస్‌కెఎన్, కళ్యాణ్‌శంకర్, అనుదీప్ అన్నకి, నిఖిల్, శ్రీలీలకి థాంక్స్. మా దర్శకుడు మాతో అద్భుతంగా పని చేయించుకున్నారు. నిర్మాతలు బన్నీ వాస్, విద్యా మా సినిమానుఎంతో కేరింగ్‌గా చూసుకున్నాను అన్నారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, నార్నే నితిన్ లేకుంటే ఈ సినిమా ఇక్కడ వరకు వచ్చేది కాదు. ఇది ముగ్గురు కుర్రోళ్ల కథ. ఈ కథ నచ్చి ఆయన ముందుకు వచ్చారు. నితిన్ మా అందరితో ఎంతో చక్కగా కలిసిపోయారు.



# 'తంగలాన్' మిమ్మల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది

వెర్సటైల్ నటనకు చిరునామా చియాన్ విక్రమ్. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి చిత్రాలెన్నో నటుడిగా,స్టార్‌హీరోగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే చియాన్ విక్రమ్ తంగలాన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ నేపథ్యంలో చిత్రంలోని హైలైట్స్‌ను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు చియాన్ విక్రమ్. నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ. రా కంటెంట్‌తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్‌లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది అన్నారు. ఈసినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పాను. రోజంతా రెస్ట్‌లేకుండా పని చేసేవాళ్లం. ఆప్రాంతంవాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్ చేశారో మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశాం. నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్‌లో కమర్షియల్ మూవీస్‌తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్‌గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెసాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది. ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థాంక్స్. ఇది మా కాంబినేషన్‌లో ఫస్ట్ మూవీ ఇకపైనా మేము సినిమాలు చేస్తాం.







# 'సరిపోదా శనివారం' ట్రైలర్ లాంచ్

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ, డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారం విజల్ వర్తీ ట్రైలర్ లాంచ్ చేశారు. టీజర్ సినిమాలోని రెండు ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేయగా, ట్రైలర్ కాన్ఫ్లిక్ట్‌ని ప్రజెంట్ చేసింది. సిఐ దయానంద్ చిన్న చిన్న కారణాలతో ఇతరులపై దాడి చేసే క్రూరమైన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుర్రాడైన సూర్య తన చుట్టూ ఉన్న వారికి అన్యాయం జరిగితే సహించలేడు. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఇంటెన్స్ వార్‌ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ 2.0 లోడ్ అయ్యింది. గ్రిప్పింగ్ ట్రైలర్ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ మెయిన్ పార్ట్‌ని రివిల్ చేస్తోంది. మొదటి నుంచి చివరి వరకు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. నెరేటివ్ అదిరిపోయింది. పెర్ఫార్మెన్స్, టెక్నికల్ వాల్యూస్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి. నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. అతని



స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతం అనిపించింది. ఎస్‌జె సూర్య డైనమిక్ పాత్రలో కనిపించారు. ప్రియాంక మోహన్ నాని క్యారెక్టర్ ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, సుదర్శన్ థియేటర్ నాకు చాలా స్పెషల్. మీ అందరితో కలిసి ఈ ట్రైలర్ చూడడం చాలా హ్యాపీగా ఉంది. ఈ మంత్ ఎండ్‌కి అదిరిపోతుంది అన్నారు. మీ అందరితో కలిసి సినిమా ఇక్కడే చూస్తాను. మీ అందరి ప్రేమకి థాంక్స్. మీరు ఇలానే ప్రేమ చూపిస్తూ ఉంటే వందశాతం కష్టపడి మీకు మంచి మంచి సినిమాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తూను ఉంటాను. ఈ సినిమా నుంచి ఒక డైలాగ్ చెప్పాలంటే, నాకు కోపం వచ్చింది, నాకు కోం వచ్చిందంటే వీళ్లు నా మనుసులు, వాళ్ల సమస్య నా సమస్య. వాళ్ల సంతోషం నా సంతోషం. అందుకే ఈ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి ఇక్కడికి వచ్చాను. ఇక సెలబ్రేటన చేసుకుంటూనే ఉందాం. థాంక్ యూ సో మచ్. ఆగస్టు 29న సరిపోదా శనివారం థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం అని అన్నారు. యాక్టర్ ఎస్‌కె సూర్య మాట్లాడుతూ, మీ అందరిని కలవడం ఆనందంగా ఉంది. ట్రైలర్‌కి మించి సినిమా ఉంటుంది. సినిమా సూపర్‌గా వచ్చింది. ఫెంటాస్టిక్ మూవీ. నాని కష్టపడి వచ్చారు. మీ అందరి సపోర్ట్‌తో ఎదిగారు. ఆయన మంచి మనిషి. ఆయన మంచి మనసుకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, చాలా రోజులు మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. నానితో గ్యాంగ్ లీడర్ తర్వాత ఈ సినిమా చేస్తున్నాను. ఆగస్టు 29న అందరూ ఫ్యామిలీతో వెళ్లి సినిమా చూడండి అన్నారు. నిర్మాత వి.వి.దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం సినిమా మైండ్ బ్లోయింగ్. నాని, సూర్య కెమిస్ట్రీ అదుర్స్. సినిమా బ్లాక్ బస్టర్ అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ అదిరిపోయింది. డైలాగ్స్ చాలా బావున్నాయి. నాకు చాలా నచ్చాయి. నానా సూపర్‌గా చేశారు. సూర్య స్వాగ్ అదిరిపోయింది. ఆగస్టు 29న ఫీస్ట్ వుంటుంది అన్నారు.

# 'తంగలాన్'కు మ్యూజిక్ చేయడం సంతృప్తినిచ్చింది

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ తంగలాన్. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. వరల్డ్ వైడ్‌గా నేడే విడుదల అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమాకు మ్యూజిక్ చేసిన ఎక్స్‌పీరియన్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో షేర్ చేశారు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్. తంగలాన్ సినిమా ఆఫర్ నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా ఎగ్జైటింగ్ అనిపించింది. తంగలాన్ ఇండియానా జోన్స్ వంటి భారీ మూవీ. ఈ సినిమా స్రిప్ట్ విన్నప్పుడు ఈ కథకు ఎలాంటి మ్యూజిక్ అనేది అర్థమైంది. ట్రైబల్ నేపథ్యంగా ప్రీ ఇండిపెండెన్స్ టైమ్‌లో జరిగే స్టోరీ ఇది. ట్రైబల్స్ ఎలాంటి మ్యూజిక్ క్రియేట్ చేస్తారు అనేది ఆలోచించాను. ఆస్ట్రేలియన్, ఆఫ్రికన్ ట్రైబ్స్ క్రియేట్‌చేసే కొన్నిమ్యూజిక్స్ అబ్సర్వ్ చేశాను. ఇలాంటిసినిమాకు మోడరన్ మ్యూజిక్ సెట్ కాదు. ఒరిజినల్‌గా ఆ కథా నేపథ్యానికి తగినట్లు మ్యూజిక్ క్రియేట్ చేశాం. తంగలాన్‌కు మ్యూజిక్ ఇవ్వడంతో నా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. తంగలాన్ ఒక భారీ సినిమా. ఈ సినిమా కోసం 50 రోజులు రీ రికార్డింగ్ చేశాను. కొన్ని సార్లు రెండు మూడు రోజుల ముందు ట్యూన్ చేయాల్సి వచ్చేది. టైమ్ తక్కువగా ఉండడం ఒక్కటే ఈసినిమాకు మ్యూజిక్ చేయడంలో నేను ఎదుర్కొన్న సవాలు. అయినా పర్ఫెక్ట్ ఔట్‌పుట్ తీసుకురాగలిగాం. దర్శకుడు పా రంజిత్ తన విజన్‌ను నాకు చెప్పాడు. ఆయన విజన్‌ను అర్థం చేసుకుని అందుకు తగినట్లు మ్యూజిక్ చేశాను. సంగీత దర్శకుడిగాతంగలాన్‌కు వర్క్ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. తంగలాన్ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది. నేను మీతో పాటే ఈ సినిమాను బిగ్‌స్క్రీన్ మీద చూసేందుకు ఎగ్జైటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. మీరంతా తంగలాన్ చూసి థ్రిల్ ఫీలవుతారని మాత్రం చెప్పగలను.




ఏఐ సహా ఎన్నో కొత్తటెక్నాలజీలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. తెలుగులో దుల్కర్ హీరోగా నటిస్తున్న లక్కీ భాస్కర్, నితిన్ హీరోగా చేస్తున్న రాబిన్ హుడ్‌తో పాటు మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. దిల్ రాజుతో, వైజయంతీ బ్యానర్స్‌లో మూవీస్ చేయాల్సి ఉంది.


# ఇండిపెండెన్స్ డే స్పెషల్ 'డియర్ ఉమ'

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, నిర్మాతగా ఒకేసారి ఒక సినిమాకు పనిచేయడం అంటే మామూలు విషయం కాదు. అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి ప్రస్తుతం ఇండస్ట్రీలో తన సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నారు. నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా డియర్ ఉమ చిత్రంతో సుమయా రెడ్డి టాలీవుడ్‌కు పరిచయం కానుంది. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్‌డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేసింది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామని అందరికీ అర్థమైంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలాఉన్నారు. తాజాగా సుమయా రెడ్డి ఇండిపెండెన్స్‌డే సందర్భంగా ఇలా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సినిమా టీం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగాఉంది. త్వరలోనే చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నామని ప్రకటించారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా నిర్మించారు. ఈ సినిమాలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి రధన్ సంగీతం అందించారు.



# 'ది డిజర్వింగ్' పోస్టర్ విడుదల

వెంకట సాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం ది డిజర్వింగ్ చిత్రం నుంచి అధికారిక పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రం ముఖ్యంగా చిన్న తనంలో జరిగే పరిస్థితులు, గృహహింస, సైకాలజికల్ సమస్యల వంటి సమాజ సమస్యలపై వినూత్నంగా తెరకెక్కించిన సైకాలజికల్ హారర్ థ్రిల్లర్. కేవలం థ్రిల్లర్ మాత్రమేకాకుండా, గాఢమైన సందేశాన్ని కలిగి ఉంది. ప్రత్యేకమైన జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రజాదరణ పొందుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో లీడ్ రోడ్ మూగవాడు కావడం ప్రత్యేక అంశం. దీంతో చిత్రం కథ, కథనం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ది డిజర్వింగ్ చిత్రం ఇప్పటికే ఫ్రాన్స్, టొరంటో, స్వీడన్, నేపాల్, లండన్, నైజీరియా, బెర్లిన్, స్పెయిన్, న్యూయార్క్, కేన్స్, రోమ్ వంటి దేశాల్లో అనేక అవార్డులను గెలుచుకుని అంతర్జాతీయ గుర్తింపులను పొందింది. ఈ చిత్రం బారినసలోనా, స్పెయిన్‌లో జరగబోయే ఒక ప్రధానమైన ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. దాని ద్వారా అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పొందుతోంది. ఈ చిత్రంలో నటించిన వెంకట్ సాయి గుండ నటనకు మంచి ప్రశంసలు అందుతున్నాయి. అంతర్జాతీయ వేదికలపై అనేక బెస్ట్ యాక్టర్ అవార్డులను అందుకున్నారు. ఈ చిత్రం 14వ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులలో ప్రత్యేకమైన స్థానాన్ని పొందింది. దీంతో ఈ చిత్రంపై అందరికీ మరింత ఆసక్తి నెలకొంది. విడుదలకి ముందుగానే ఎన్నో ప్రశంసలను అందుకోవడం, ఒక తెలుగు వ్యక్తి చిత్రీకరించి, నటించిన హాలీడుడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడం చాలా గర్వకారణం. వెంకట సాయి గుండకు ఎలాంటి సినిమా నేపథ్యంలో లేదు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పట్టణం నుంచి ఈ స్థాయికి ఎదగడం అనేది సామాన్యమైన విషయం కాదు. అది కేవలం ఆయనకు ఉన్న క్రమశిక్షణ, కథను ప్రపంచానికి చెప్పాలనే పట్టుదల, ఆసక్తి ఇంతవరకు తీసుకొచ్చాయి. అంతేకాకుండా ఆయన ఆలోచనలకు మద్దతు ఇస్తూ ఆయన వెన్నంటి నడిచే స్నేహితులు విస్మయ్ కుమార్ కోతోపల్లి, తిరుమలేశ్ గుండ్రత్ సాహ కారంతో ఈ హాలీవుడ్ చిత్రాన్ని నిర్మించారు.



# 'కన్నప్ప' నుంచి చండుడు క్యారెక్టర్ లుక్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్ వస్తుందని ప్రకటించిన విషయం విదితమే. చెప్పినట్లుగానే విష్ణు మంచు తన చిత్రం నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్‌ను వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా ఈచిత్రంలో నటుడుసంపత్ పోషించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అడివినే భయాభ్రాంతుల్ని చేసే భీకర జాతి.. నల్ల కనుమ నేలలో పుట్టారు.. మొసళ్ల మడుగు నీరుతాగి పెరిగారు..భిల్ల జాతి అధినేత చండుడు అంటూ భీకరమైన పోస్టర్‌ను రిలీజ్‌చేశారు. నటుడు సంపత్ ఈ క్యారెక్టర్‌లో అందరినీ మెప్పించేలా కనిపిస్తున్నారు. గెటప్‌చాలా కొత్తగాకనిపిస్తోంది. కన్నప్పలో డా.మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భాగమైన విషయంవిదితమే. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ఎంతో అంకిత భావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈపాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరిదశకు చేరుకుంది. త్వరలోనే పూర్తి చేసి ప్రమోషన్ కార్యక్రమాలను పెంచనున్నారు.



# 'వీరాంజనేయులు విహారయాత్ర' ప్రెస్ మీట్

నవరసరాయ డా.నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్‌రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వీరాంజనేయులు విహారయాత్ర. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుకనతంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ మీట్‌లో డా.నరేష్ వికె మాట్లాడుతూ, ఉషాకిరణ్ మూవీస్‌కి శ్రీవారికి ప్రేమలేఖ ఎంత పెద్ద సినిమానో వీరాంజనేయులు విహారయాత్ర అంతపెద్ద సినిమా అవుతుందని అన్నాను. అంతపెద్ద సినిమా కాబట్టి ఈమాట నమ్మకం గా చెప్పగలిగాను. డైరెక్టర్ అనురాగ్ ఈ సినిమాతో తన స్టాంప్ వేసుకుంటాడు. అద్భుత మైన విజువల్స్ ఉంటాయి. నిర్మా తలు చాలా అద్భుతంగా నిర్మించారు. అందరికీ థాంక్స్ అన్నారు. యాక్టర్ రాగ్ మయూర్ మాట్లాడుతూ, ఈ సినిమా చూసినప్పుడు మీ అందరికీ మీ జ్ఞాపకాలు, ఫ్యామిలీ బాండింగ్స్ గుర్తొచ్చాయనే అనుకుంటున్నాను. చాలాఎమోషన్స్‌తో కూడుకున్న సినిమా ఇది అన్నారు. హీరోయిన్ ప్రియా వడ్లమాని మాట్లా డుతూ, అందరికీనమస్కారం, మీకు మా మూవీ నచ్చాలని కోరుకుంటున్నాను. మంచి ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న సినిమా ఇది. నరేష్‌తో వర్క్ చేయడం చాలాహ్యాపీగా అనిపించింది. దర్శకుడు అనురాగ్ పాలుట్ల మాట్లాడుతూ, మీడియాకి థాంక్స్‌యూ. ఈ సినిమా మీరే ఫస్ట్ ఆడియన్స్. ప్రేమతో చేసిన సినిమా ఇది. ఇంత మంచి నటులు, టెక్నికల్ టీం దొరకడం నా



# డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

## రంగంలోకి దిగిన సిబిఐ.. పోలీసుల నుంచి సమగ్ర నివేదిక




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ వైద్యకళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ చేపట్టింది. సిబిఐ ప్రత్యేక అధికారుల బృందం,ఫోరెన్సిక్ నిపుణులతో కలిసి కోల్‌కత్తా చేరుకుంది. స్థానిక పోలీసులనుంచి మొత్తం కేసు వివరాలను అడిగి తీసుకున్న బృందం సమగ్ర దర్యాప్తునకు శ్రీకారంచుట్టింది. కేవలం ఆరు అంశాలపైనే ముందు ఫోకస్ పెంచింది.సాక్ష్యాలను ధ్వంసం చేసిన అంశంపై ఎక్కువ ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలమేరకు దర్యాప్తును చేపట్టిన సిబిఐ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం, ఆసుపత్రి పాలనా యంత్రాంగం అలక్ష్యం వంటివి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించింది. అన్నింటికంటే ముందూ వైద్యురాలిని ఒక్కరు మాత్రమే అత్యాచారం చేసారా నిందితుడు సంజయ్‌రాయ్ ఒక సివిల్ పోలీస్ వలంటీర్ ఒక్కడే ఉన్నాడా? సంఘటన తర్వాత సాక్ష్యం మొత్తం ధ్వంసంచేసారా, హత్య కేసును ముందు ఆత్మహత్యగా ఎందుకు నమోదుచేసారు? ఆసుపత్రి యాజమాన్యం ప్రమేయం ఎంతవరకూ ఉంది. పోలీసులకు ఆలశ్యంగాసమాచారం అందిందా డాక్టరు హత్య జరిగితే ఆత్మహత్యగా ఎందుకు చిత్రించారన్న అంశాలపై దృష్టిపెట్టింది.

సిబిఐలోని స్పెషల్ క్రైమ్ యూనిట్ ముందు క్రైమ్‌సీన్‌ను సందర్శిం చనున్నది. వేలిముద్రలు, పాదముద్రలు, ఇతర ఫోరెన్సిక్ సాక్ష్యాలు సేకరించి నిందితుడి ఉనికిని ధృవీకరిస్తుంది. ఇదే టీమ్ ముందు మొబైల్ ఫోన్ డేటాను విశ్లేషించాల్సి ఉంటుంది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, సంజయ్‌రాయ్ వాంగ్మూలం తిరిగి మళ్లీ నమోదుచేయడం వంటివిచేస్తుంది. ఆసుపత్రి సిబ్బంది, వైద్యురాలి స్నేహితులు, ఆమెతో కలిసి భోజనం చేసిన మిత్రులందరినీ విచారించాలని సిబిఐ నిర్ణయించింది. అలాగే ఆమె కుటుంబ వైద్యులు, ఆమె తల్లితండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యులను విచారించడంతోపాటు ఆమెకు పోస్టుమార్టంనిర్వహించిన వైద్యులనుంచి కూడా వివరాలు సేకరించడంతో పాటు ఆసుపత్రిలో సంఘటన జరిగిన ప్రాంతంలోని సిసిటివి కేమేరాల ఫుటేజిని కూడా సేకరిస్తుంది. వైద్యురాలి హత్యాచారం కేసులు సీఎం మమతా బెనర్జీ కూడా ఆదివారం డెడ్‌లైన్ విధించి లేనిపక్షంలో సిబిఐకి ఇచ్చేస్తామని ప్రకటించారు. అలాగే కోల్‌కత్తా హైకోర్టు సైతం సిబిఐ దర్యాప్తు అనివార్యం అని తేల్చి దర్యాప్తుచేసి మొత్తం నివేదికమూడువారాల్లో అందచేయాలని ఆదేశించడంతో సిబిఐ వెంటనే రంగప్రవేశంచేసింది.

ప్రతి యేటా పంద్రాగస్టుకు

# ప్రధాని ప్రత్యేక తలపాగా..

### గడచిన పదేళ్లలో పది సంప్రదాయాలకు అద్దంపట్టే టర్బన్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దశాబ్దకాలంలో ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతిసారి కూడా ఆయన ధరించిన తలపాగాలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వరుసగా విభిన్నరకాల తలపాగాలు ధరించినా వాటిలో కాషాయం మాత్రం విధిగా ఉంటూ వస్తోంది. బిజెపి పార్టీ రంగు కాషాయం అన్న సంగతి తెలిసిందే. ఆయన అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని రాజస్థాన్ సాంప్రదాయక తలపాగాను ధరించారు. రాజస్థాన్ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే తలపాగాను ధరించి పంద్రాగస్టు ప్రసంగంచేసారు. బత్తాయిరంగు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఈ తలపాగా కనిపిస్తుంది. 2015 వేడుకల్లో కూడా ఆయన రాజస్థాన్ తలపాగానే ధరించిన అనేక రంగులతో ఉన్న తలపాగాను ధరించి అందరినీ ఆకర్షించారు. అంతేకాకుండా పొడవాటికండువా వదిలివేసి ఉన్న తలపాగా ఆయనకు బాగా నచ్చింది. ఇక 2016 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పింక్, పసుపురంగు ఉన్న టర్బన్ ధరించారు. అదే 2017 ఆగస్టు 15వ తేదీ కార్యక్రమాల్లో ప్రకాశవంతమైన పసుపురంగు తలపాగా ధరించి వచ్చారు. ఇక 2018 పంద్రాగస్టుకు కాషాయం, ఎరుపురంగు మిళితం అయిన తలపాగాతో కనిపించారు. ఇక 2019 ఆగస్టు 15 వేడుకలకు ఎంబ్రాయిడరీతో ఉన్న కాషాయరంగు తలపాగాతో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. 2020 పంద్రాగస్టుకు ఎర్రకోటలో ప్రసంగించినపుడు కాషాయం, క్రీమ్‌రంగు తలపాగాతో కనిపించారు. ఇక 2021 స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు కాషాయంతలపాగాకు వివిధ రంగుల్లో అల్లికలు కుట్లు ఉన్న తలపాగాను ధరించారు.

అదే 2022 సంవత్సరంలో ప్రధానిమోడీ తెల్లటి కుర్తా,ఆపై పైజామా ధరించి బేబీబ్లూ నెహ్రూ జాకెట్‌తో వచ్చారు. అందుకు అనుగుణంగానే ఆయన తలకు తెలుపు, బత్తాయిరంగు, ఆకుపచ్చ చారలు ఉన్న తలపాగాను ధరించి జాతి నుద్దేశించి ప్రసంగించారు. గత ఏడాది ఆగస్టు 15ను 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాంప్రదాయంగా రాజస్థానీ స్టైల్‌లోని మిశ్రమ రంగుల తలపాగా ధరించి ప్రసంగించారు. ఈ తలపాగాను బంధని ప్రింట్‌అని చెపుతారు. దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం జరుపుకుంటున్నది. ఈసారి ప్రధాని ఏరంగు తలపాగాతో వస్తారన్నది ఇపుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బెల్గొరోడ్‌లోకి ఉక్రెయిన్ సేనలు

**క్యీవ్, ఆగస్టు 14:** రష్యాభూభాగంలో వేగంగా యుద్ధమేఘాలుఅలుముకుంటున్నాయి. తాజాగా కర్స్క్‌ప్రాంతంలో ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్లను ఆక్రమించిన ఉక్రెయిన్ సేనలు మరో ప్రాంతంపై దృష్టిపెట్టాయి. సరిహద్దుల్లోని బెల్గొరోడ్‌పై దాడులు ప్రారంభించాయి. దీనితో ఈప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించినట్లు అక్కడి గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ ప్రకటించారు.దేశంలో ఫెడరల్ ఎమర్జెన్సీ విధించాలని తాముకోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌సేనలు ముందుకు వస్తుండటంతో ఇప్పటికే అక్కడ పలు ప్రాంతాల్లోని ప్రజలనున ఖాళీచేయించడం ప్రారంభించారు. గత వారం ఉక్రెయిన్ సేనలు వ్యూహం మార్చి రష్యా భూభాగంలో ఎదురు దాడులు మొదలుపెట్టాయి. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఇతర దేశాల సైన్యం రష్యా భూభాగంలోకి చొరబడటం ఇదే తొలిసారి. మరోవైపు రష్యాలోకి తమ సేనలు అడుగు పెట్టినట్లు అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ధృవీకరించారు. ఆ ప్రాంతంలో మానవతా సాయం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలతోసాగుతున్న భీకరపోరులో మాస్కో విజయం సాధిస్తుందని మరోవైపు పుతిన్ ధీమా వ్యక్తంచేసారు.

# కర్ణాటకలో కీచక టీచర్ అరెస్టు




## పాఠశాల విద్యార్థినిపై అత్యాచార యత్నం

## పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**బెంగళూరు, ఆగస్టు 14:** పదకొండేళ్ల పాఠశాల విద్యార్థినిపై అత్యాచారయత్నం చేసిన స్కూలు టీచర్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టుచేసారు. రాష్ట్రంలోని కాలాబురాగి జిల్లాలో ఈసంఘటన జరిగింది. అలంద్ తాలూకాలోని నింబర్గా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్కూలులో టీచర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. స్కూలులో ఐదో తరగతి చదువుతోందని, మధ్యాహ్న భోజనం తర్వాత బాలిక తరగతి గదికి వెళ్లింది. ఆసమయంలో ఆమె ఒంటరిగానే ఉన్న సమయం చూసి ఈ లైంగికదాడికి యత్నించినట్లు తేలింది. అరవొద్దని బెదిరిస్తూ ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. బాలికప్రతిఘటించి సాయం కోసం గట్టిగా కేకలు వేయడంతో టీచర్ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇంటికివెళ్లి తన తల్లితండ్రులకు సమాచారం చెప్పడంతో ముందు స్కూలు హెడ్మాస్టర్‌ను ప్రశ్నించారు. ఆ తర్వాతనే పోలీసులకు ఫిర్యాదు చేసారు.

నింబార్గ పోలీసులు టీచర్‌కోసం గాలింపు చేసి అరెస్టుచేసారు. పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసులునమోదుచేసారు. అలాగే కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ్ సంహిత బిఎన్ఎస్‌కింద కూడా కేసులు నమోదయ్యాయి. జిల్లాలోపోక్సో కేసులు పెరుగుతుండటంపై విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. మైనర్లపై గడచిన మూడేళ్లలోనే అత్యాచారాలు గణనీయంగాపెరిగాయని చెపుతున్నారు. గత జూన్‌లోనే 13 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసు నమోదయింది. బాధితురాలు చికిత్సపొందుతుండగా ఆమె 8 నెలల గర్భవతి అని తేల్చారు. తర్వాత ఆమె అవయవాల వైఫల్యంతో ఆసుపత్రిలోనే చికిత్సపొందుతూ మృతిచెందింది. నిందితులు ఆమెను గడచిన కొన్నాళ్లుగా నిరంతర లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సొంత జిల్లా కాలాబుర్గి. ఆయన కుమారుడు ఆర్‌డిపిఆర్, ఐటి, బిటి మంత్రి ప్రియాంక్ ఖర్గే జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు. వైద్య విద్యా మంత్రి శరన్‌ప్రకాష్ పాటిల్ కూడా కాలుబురాగి జిల్లానుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోల్‌కత్తాలో ఆర్జికార్ వైద్యకళాశాలలో వైద్యురాలి హత్యాచారం ఘటన మరువకముందే కర్ణాటకలో ఈసంఘటన జరగడం ఆడిపల్లల బాగోగులపైతల్లితండ్రుల ఆందోళన మరింతగా పెరిగింది.

# 500 కిలోల బరువు తగ్గించుకున్న సౌదీ స్మైలింగ్‌మ్యాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ప్రపంచంలోనే అత్యంత బరువు తూగిన వ్యక్తిగా పేరున్న ఖలీద్ బిన్ మోహ్‌సేన్ షారి కష్టపడి కష్టపడి తన బరువును కొంతమాత్రమే తగ్గించుకోగలిగాడు. సౌదీ అరేబియా మాజీ రాజు అబ్దుల్లా జోక్యంతో ఆయనకు అందిన చికిత్సలకారణంగా 610 కిలోల బరువున్న షారీ 542 కిలోలకు చేరాడు. అంతేకాకుండా మూడేళ్లపాటు మంచానికే పరిమితం అయి గడిపాడు. తనప్రాథమిక అవసరాలకు కూడా తన స్నేహితులు, కుటుంబ సభ్యులపైనే ఆధారపడాల్సి వచ్చింది. ఆనోటా ఈనోటా విన్న రాజు అబ్దుల్లా షారీ ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు. ఉచితంగా ఆతనికి అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. రియాద్‌లోని కింగ్ ఫహాద్ మెడికల్‌సిటీకి ఖలీద్ ఉన్న జాజన్ ఇంటినుంచి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఫోర్క్‌లిఫ్ట్ తరహా ప్రత్యేకంగా డిజూన్‌చేసిన మంచాన్ని ఆతనికోసం ఏర్పాటుచేసారు. 30 మంది వైద్యనిపుణులు ఆయనకు కఠోరశ్రమతో చికిత్స అందిస్తూ డైట్ మేనేజ్‌మెంట్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ చేసి ప్రత్యేకంగా నిర్దేశించిన డైట్‌ను అందిస్తున్నారు. నిరంతరం కసరత్తులు, తీవ్రస్థాయిలో ఫిజియోథెరఫీ సెషన్లు కొనసాగుతున్నాయి. దీనితో కొద్దిగా కదిలే స్థాయికి వచ్చాడు. మధ్యప్రాచ్యంలోని పేరు పొందిన శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు ఇపుడు ఖలీద్‌కు చికిత్సల్లో పాలుపంచుకుంటున్నారు. కేవలం ఆరునెలల కాలంలోనే సగానికి సగం బరువు తగ్గించుకున్న షారీ తీరును కింగ్ అబ్దుల్లా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. 2023 నాటికి ఖలీద్ 542 కిలోల బరువును తగ్గించుకుని ఆరోగ్యకరమైన 63.5 కిలోలకు వచ్చాడు. అనేక సర్జరీలు కొన్ని చోట్ల చర్మం తొలగించే శస్త్రచికిత్సలు కూడా జరిగాయి. వైద్యనిపుణుల సాయంతో కేవలం ఆరునెలల కాలంలోనే సామాన్య బరువుస్థాయికి వచ్చాడు. దీనితో ఇపుడు వైద్యసిబ్బంది అందరూ ఆయనకు స్మైలింగ్‌మ్యాన్ అనేపేరుపెట్టారు. షారీ కుటుంబ సభ్యులు ఆనందానికి అవధుల్లేవు. రాజు అబ్దులాను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు.

# థాయిలాండ్ ప్రధాని తొలగింపు

**బ్యాంకాక్, ఆగస్టు 14:** థాయిలాండ్ రాజకీయాల్లో అనేకకీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నైతికఉల్లంఘనలకు పాల్పడ్డారనే అభియోగాలపై ఆదేశ ప్రధానమంత్రి స్రెట్టా థావిసిన్‌ను అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం పదవినుంచి తొలగించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. కొత్త ప్రధానమంత్రి నియామకానికి అక్కడి పార్లమెంటు ఆమోదంపొందేంతవరకూ ఆపద్ధర్మ పద్ధతిలోప్రస్తుత కేబినెట్ కొనసాగుతుందని స్పష్టంచేసింది. అయితే ఎప్పటిలోగా ప్రధాని పదవిని భర్తీచేస్తారనే విషయమై ఎటువంటి కాలపరిమితిని విధించలేదు. ఓ న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో జైలుశిక్ష అనుభవించిన క్యాబినెట్‌సభ్యుడి నియామకానికి సంబంధించిన వ్యవహారంలో ప్రధానమంత్రిపై అక్కడి న్యాయస్థానం వేటు వేసింది. ప్రతిపక్ష పార్టీని రద్దుచేయాలని అక్కడి కోర్టు ఆదేశించిన కొన్ని రోజులకే ఈపరిణామం చోటుచేసుకుంది. కేబినెట్‌పునర్ వ్యవస్థీకరణలో భాగంగా పిచిత్ చుయెన్‌బాన్‌ను మంత్రివర్గంలోకి ప్రధాని స్రెట్టా తీసుకున్నారు. 2008లో ఓ కేసుకు సంబంధించి న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికిప్రయత్నించిన కేసులో ఆరునెలల పాటు జైలుశిక్ష అనుభవించినమంత్రిపై తీవ్ర విమర్శలు రావడంతో ఆపదవినుంచి వైదొలిగారు. అయితే ఆయన జైలుశిక్ష పూర్తిచేసుకున్నప్పటికీ సుప్రీంకోర్టు ఆయన్ను నిజాయితీ లేని వ్యక్తిగా పేర్కొంటూ ఇచ్చినతీర్పు విషయాన్ని ప్రస్తావించింది.

# 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరవచ్చు..

## రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ యేడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించవద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది.

దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిదిమంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8,1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పును 1989 నుంచి వర్తింపచేయాలని, గనులు ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ.70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థలకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక ఖజానా ఖాళీ అయి పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు.

తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపచేయాలని కేంద్రం అభ్యర్థించింది. దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

# శ్రీలంకనుంచి వస్తున్న స్మగ్లర్ల నుంచి రూ.25 లక్షల బంగారం సీజ్

**రామేశ్వరం, ఆగస్టు 14:** శ్రీలంకనుంచి భారత్‌కు బంగారం స్మగ్లింగ్‌చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారినుంచి మూడున్నర కిలోల బంగారాన్ని డిఆర్‌ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ 25 లక్షలకుపైగానే ఉంటుందని అంచనా. నౌకాదళ నిఘా హెలికాప్టర్ ద్వారా అంతర్జాతీయ సరిహద్దు జలాలను దాటుకుని శ్రీలంక నుంచి ఒక మోటారు పడవలో ముగ్గురు వస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిపై నిఘా ఉంచారు. ఈ ముగ్గురు తంగాచిమదం ప్రాంతానికి చెందిన నలుగురు మత్స్యకారులకు ఈ బంగారాన్ని అందచేసేందుకు వీరు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో తేలింది. ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ జలాల సరిహద్దును దాటుకుని ఈ ఫైబర్ పడవ భారత జలాల్లోకి ప్రవేశించింది.

# వచ్చే నెల పదవి నుంచి దిగిపోనున్న జపాన్ పిఎం



**టోక్యో, ఆగస్టు 14:** తాను సెప్టెంబర్‌లో పదవి నుంచి వైదొలగనున్నట్లు జపాన్ ప్రధాని ఫుమియో కిషిద బుధవారం ప్రకటించారు. నేడు ఆయన టోక్యోలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పుడు సరికొత్త వ్యక్తులకు నాయకత్వం అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వచ్చే నెలలో జరగనున్న లిబర్ డెమోక్రటిక్ పార్టీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోవడం లేదని ఆయన వెల్లడించారు. దీంతో ఆయన దేశ ప్రధాని పదవి నుంచి దిగిపోయి వేరొకరికి పీఠం అప్పగించనున్నట్లు తేలింది. కొత్త నాయకుడికి తన పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ప్రజలకు ఎల్‌డిపి మారిందని, ఇప్పుడున్నది సరికొత్త పార్టీ అని తెలియజేయాలి. ఇందుకోసం పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలి. అన్ని వర్గాలను సంప్రదించడం చాలా ముఖ్యం. పార్టీ మారిందని చెప్పే క్రమంలో నేనుపగ్గాలు వేరేవారికి అప్పగించడం చాలా ముఖ్యం. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో నేను నిలబడటం లేదు అని కిషిద చెప్పారు. ఆయన ఇప్పటికే తన మనసులోని మాటను ప్రభుత్వ సీనియర్ అధికారులకు కూడా చేరవేశారు.

2021 లో నాటి జపాన్ ప్రధానమంత్రి యోషిహిడే సుగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడవకముందే పదవి నుంచి తప్పుకోనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండ తిరిగి మరోసారి ఈ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా లేనని తెలిపారు. అంతకుముందు ఏడాదిలో ప్రజాదరణ కోల్పోయిన నేతగా మిగిలిన సుగా కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. నాడు ఆయన అనూహ్య ప్రకటన పార్టీతో పాటు జపాన్ రాజకీయాల్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలోనే అధికార లిబరల్ డెమొక్రటిక్ పార్టీ తమ నూతన నాయకుడిని ఎన్నుకునేందుకు సంస్థాగత ఎన్నికలు నిర్వహించింది. ఇందులో పలువురు ఎల్‌డిపి నేతలు పోటీలో నిలిచినప్పటికి ఫ్యుమియో కిషిదాకు పార్టీలో భారీ మద్దతు లభించింది.

ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కిషిధ నేతృత్వంలో ఎల్‌డిపి విజయం సాధించింది. దిగువ సభలో మొత్తం 465 స్థానాలు ఉండగా, అధికార ఎల్‌డిపి 261 స్థానాల్లో విజయం సాధించింది. ఈ విజయం అధికాంపై ఫుమియో పట్టును మరింత పెంచింది. ఇక ఇటీవల కాలంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరగడంతో ఆయన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు తెలుస్తోంది.

### వయనాడు బాధితులకు

# నెలసరి రూ.6వేల అద్దెసాయం

## సిఎం పినరయి విజయన్ ప్రకటన



**తిరువనంతపురం, ఆగస్టు 14:** కేరళ ప్రభుత్వం వాయనాడు బాధితులకు ఆరు లక్షలరూపాయలు ఆర్థికసాయం ప్రకటించింది. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల వారికి ఈసాయం అందిస్తున్నది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర స్థాయి వైకల్యం పొందినవారు 75 వేలు, స్వల్ప స్థాయిలో గాయాలపాలయినవారికి 50 వేల వంతున సాయం అందిస్తామని ప్రకటించారు. అద్దెఇళ్లలోకి వెళ్లాలనుకునేవారికి ప్రభుత్వం నెలకు ఒక కుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి అందచేస్తుందని సిఎం పినరయి విజయన్ వెల్లడించారు. తమ బంధువుల ఇళ్లలోనికి వెళ్లే బాధితులకు కూడా ఈ మొత్తం అందచేస్తామని అన్నారు. ఉచిత వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, ప్రైవేటు వ్యక్తులు ఉచితంగా వసతి ఏర్పాటు చేస్తామని ముందుకువస్తేవారికి అన్నివిధాలా తోడ్పాటునిస్తామన్నారు.

అద్దెసాయం అనేది బాధిత కుటుంబాలకు అద్దెల భారం తగ్గించేందుకేనని సిఎం అన్నారు. నిరాశ్రయులయిన బాధితులకు ఈ మొత్తం కొంత ఊరటనిస్తుందని అన్నారు. అయితే ప్రభుత్వం తాత్కాలిక వసతికోసం అనేక ప్రభుత్వ సంస్థలను ఎంపికచేసింది. స్థానిక సంస్థలు, ప్రభుత్వశాఖలు, ప్రైవేటుగా ఉన్న అద్దె ఇళ్లు కూడా వీటికి ఉపయోగిస్తామని ప్రకటించారు. సుమారు వందకుపైగా ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని, మరో 253 ప్రైవేటు ఆస్తులు కూడా ఈ పథకం పరిధిలోకి తెస్తున్నట్లు సిఎం వెల్లడించారు.

# ఫోన్‌లోనే ట్రిపుల్ తలాక్.. ఇండియాకు రాగానే అరెస్టు

**జైపూర్, ఆగస్టు 14:** పాకిస్తాన్ మహిళను పెళ్లిచేసుకోవడం కోసం కట్టుకున్న భార్యకు మొబైల్‌ఫోన్‌లోనే కాల్‌చేసి ట్రిపుల్ తలాక్ చెప్పిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. కువైట్‌లో ఉంటున్న ఆతడు తన భార్యకు విడాకులిచ్చి మరో పాకిస్థాన్ మహిళను పెళ్లిచేసుకోవాలనిచూసాడని పోలీసులు బుధవారం తెలిపారు. రెహమాన్ అనే వ్యక్తి మెహ్‌విష్ అనే పాకిస్తానీ మహిళను పెళ్లిచేసుకోవాలని భావించాడు. సౌదీ అరేబియాలో ఆమెను పెళ్లిచేసుకున్న తర్వాత భారత్‌కు వచ్చారు. గతనెలలోనే ఆమె చురుకు వచ్చి ప్రస్తుతం ఆవ్యక్తి తల్లితండ్రులతో నివసిస్తోంది.

హనుమాన్‌ఘర్ డిప్యూటి ఎస్‌పి రణ్‌వీర్‌సింగ్ మాట్లాడుతూ ఫరీదాబానో అనే 29 ఏళ్ల మహిళ హనుమాన్ ఘర్‌లోని భద్ర ప్రాంతంలో ఉంటుందని, ఆమె తన భర్త రెహమాన్‌పై గతనెలలోనే ఫిర్యాదు చేసిందని, వరకట్న వేధింపుల కేసుకింద ఫిర్యాదుచేస్తూ ట్రిపుల్ తలాక్ చెప్పి విడాకు లిచ్చాడని ఆరోపించినట్లు తెలిపారు. రెహమాన్ చివరకు కువైట్‌నుంచి వచ్చి రాజస్థాన్ ఎయిర్ పోర్టులో దిగాడు. వెంటనే హనుమాన్‌ఘర్‌నుంచి వచ్చినపోలీస్ బృందం ఆతడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆ మరుసటిరోజు ఆతడిని అరెస్టుచేసినట్లుప్రకటించి విచారణ ప్రారంభించినట్లు డిఎస్‌పి తెలిపారు.

## ఇజ్రాయెల్‌కు 26 బిలియన్‌డాలర్ల అమెరికా మిలటరీసాయం

**జెరూసెలం, ఆగస్టు 14:** ఇజ్రాయిల్‌పై ఇరాన్‌దాడులకు ఉపక్రమించడంతో ఇజ్రాయల్‌కు అండగా అమెరికా 26 బిలియన్ డాలర్ల మిలిటరీ సాయం అందించేందుకు నిర్ణయించింది. నాలుగు బిలియన్‌డాలర్ల విలువైన క్షిపణి రక్షణ వ్యవస్థ, తొమ్మిది బిలియన్ డాలర్లు గాజా కోసం అందిస్తున్న అమెరికాను ఇజ్రాయిల్‌ప్రధాని అభినందించారు. ఈమొత్తంలో తొమ్మిది బిలియన్ డాలర్లు గాజాలో మానవతాసాయంకోసం ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇజ్రాయిల్ హమాస్ యుద్ధంలో మొత్తం శ్మశానాలుగా మారుతున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌పటిష్టంగా ఉంటే అమెరికా మరింత శక్తివంతం అవుతుందని అమెరికాకంటే ఇజ్రాయిల్‌కు మిత్రులు ఎవ్వరూ లేరు. అలాగే అమెరికాకుకూడా ఇజ్రాయిల్‌అంతటి సన్నిహిత దేశంకూడాలేదు. అంతకు రెండు రోజుల ముందే అమెరికా చట్టసభల్లో 95 బిలియన్‌డాలర్లు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం అందించాలని నిర్ణయించాయి. బిలియన్ డాలర్లను ఉక్రెయిన్‌కు అందించడాన్ని డెమొక్రాట్లుహర్షం వ్యక్తంచేసారు.

# దులీప్ ట్రోఫీ 4 జట్లు ఖరారు

## కెప్టెన్లుగా గిల్, ఈశ్వరన్, రుతురాజ్, శ్రేయస్,

## సెప్టెంబరు 5 నుండి 22 వరకు 6 మ్యాచ్‌లు




**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఎ, బి, సి, డి అనే 4 జట్లను ఖరారు చేసింది. సెప్టెంబరు 5వ తేద నుండి ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో ఆడనున్న ఈ 4 జట్లకు శుభమన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని బుధవారం ప్రకటించింది. ఈ టోర్నీలో చాలా మంది టీమిండిగి స్టార్లు పాల్గొనున్నారు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా, హార్థిక్ పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ మినహా టీమిండియా మొత్తం ఈ టోర్నీలో పాల్గొంటుంది. ఈ టోర్నీలో ప్రదర్శన ఆధారంగానే బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌కు జట్టు ఎంపిక ఉంటుంది. ఇక టీమ్ ఎ లో శుభమన్ గిల్ (కెప్టెన్), మయాంక్ అగర్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, కేఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కోటియన్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, విద్యువత్ కావేరప్ప, కుమార్ కుశాగ్రా, శాశ్వత్ రావత్ ఉన్నారు. టీమ్ బి లో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మొహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్, ముఖేశ్ కుమార్, రాహుల్ దాహర్, ఆర్ సాయి కిషక్షర్, మోహిత్ అవస్తే, ఎన్ జగదీసన్, టీమ్ సి లో రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్, సూర్యకుమార్ యాదవ్, బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుతార్, ఉమ్రాన్ మాలిక్, వైషాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మర్కండే, ఆర్యన్ జుయల్, సందీప్ వారియర్, టీమ్ డి లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అధర్వ తైడే, యశ్ దూబే, దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషన్, రికీ భుయ్, సరాంశ్ జైన్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేశ్‌పాండే, ఆకాష్ సేన్ గుప్తా, కేఎస్ భరత్, సౌరభ్ కుమార్ ఉన్నారు.

**షెడ్యూల్:** టీమ్ ఎ-టీమ్ బి మధ్య సెప్టెంబర్ 5 నుండి 8 వరకూ తొలి మ్యాచ్, టీమ్ సి- టీమ్ డి మధ్య రెండో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ డి మధ్య 12 నుండి 15 వరకూ మూడో మ్యాచ్, టీమ్ బి-టీమ్ సి మధ్య నాలుగో మ్యాచ్, టీమ్ బి-టీమ్ డి మధ్య 19 నుండి 22 వరకూ ఐదో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ సి మధ్య ఆరో మ్యాచ్ జరగనుంది.

## కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన రోహిత్



**ఢిల్లీ:** వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. గత వారం ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉనన హిట్‌మ్యాన్ ఓ ర్యాంక్‌ను మెరుగుపర్చుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. రోహిత్‌కు కెరీర్‌లో ఇదే అత్యుత్తమ వన్డే ర్యాంక్ కావడం విశేషం. శ్రీలంకతో ఇటీవల ముగిసిన ఒన్డే సిరీస్‌లో రోహిత్ రెండు హాఫ్ సెంచరీలతో సహా 157 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ రెండో ర్యాంక్‌కు ఎగబాకడంతో ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న శుభ్‌మన్ గిల్ మూడో స్థానానికి పడిపోయాడు. లంకతో సిరీస్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయకపోయినా, విరాట్ కోహ్లీ నాలుగో సాన్థనాన్ని కాపాడుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ ఓ స్థానం మెరుగుపర్చుకుని విరాట్‌తో సమానంగా నాలుగో స్థానానికి చేరుకోగా, పాక్ ఆటగాడు బాబర్ అజమ్ అగ్రస్థాగననిన కాపాడుకున్నాడు. భారత్‌తో సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన లంక ఓపెనర్ పథుమ్ నిససంక ఓ స్థానం మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానాన్ని చేరగా, డారిల్ మిచెల్, డేవిడ్ వార్నర్, డేవిడ్ మలాన్, వాన్ డెర్ డస్సెన్ 6, 7, 9, 10 స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్ టాపన ర్యాంక్‌లో కొనసాగుతుండగా, హాజిల్‌వుడ్, అడమ్ జంపా, కుల్దీప్ యాదవ్, బెర్నాల్డ్ స్కోల్జ్, మొహ్మద్ నబీ, షాహీన్ అఫ్రిది, జస్ప్రిత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, మహ్మద్ సిరాజ్ టాప్ 10లో ఉన్నారు. అలాగే వన్డే ఆల్‌రౌండర్ల విభాగంలో మొహ్మద్ నబీ, షకీబ్ అల్ హసన్, సికిందర్ రజా టాప్ 3లో ఉన్నారు.

## టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్

**ఢిల్లీ:** టీమిండియా బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్ ఎంపికయ్యాడు. మోర్కెల్ కాంట్రాక్ట్ సెప్టెంబర్ 1వ తేదీ నుండి మొదలవుతుంది. టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్‌కు తొలి అసైన్‌మెంట్ బంగ్లాదేశ్ సిరీస్ అవుతుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్దాఏశ్ రెండు టెస్టులు, మూడు టీ 20ల కోసం భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌ల నుండి మోర్నీ భారత్‌బౌలింగ్ కోచ్‌గా తన ప్రయాణాన్ని మోదలు పెట్టను న్నాడు. ఈ విషయాన్ని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) కార్యదర్శి జై షా ధృవీకరించాడు. కాగాటీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఇటీవలే నియమితుడు కావడం, ఇటీవల శ్రీలంకతో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌లో గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా చార్జ తీసుకున్నాడు. ఆ సిరీస్‌లలో టీమిండియా తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులే వ్యవహరించాడు. ఇక గంభీర్ తన సహాయ బృందం ఎంపికలో బిసిసిఐని ఒప్పించి మరీ తనకు అనుకూలమైన వారిని ఎంపిక చేయించుకోవడం విశేషం. గంభీర్ టీమ్‌లో ప్రస్తుతం అసిస్టెంట్ కోచ్‌గా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్‌గా టి దిలీప్ ఉన్నారు. తాజాగా గంభీర్ తాను సిఫార్సు చేసిన మోర్నీ మెర్కెల్‌కు భారత్ బౌలింగ్ కోచ్ పగ్గాలు అప్పచెప్పి తన పంతం నెగ్గించుకున్నాడు. గంభీర్, మోర్కెల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు కలిసి పని చేవారు. ఈ పరిచయంతోనే గంభీర్ మోర్కెల్ పేరును ప్రతిపాదించాడు.



## ఆస్ట్రేలియా చేతిలో పరాభవం

### 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా-ఎ మహిళలతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మహిళల-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. హార్రప్ పార్క్, మాకే వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు 47 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసిస్ ఓపెనర్ క్యాటీ మాక్ అద్భుత సెంచరీతో చెలరేగింది. 126 బంతులు ఎదుర్కొన్న మాక్ 11 ఫోర్లతో 129 పరుగులు చేసింది. ఆమెతో పాటు, కెప్టెన్ మెక్‌గ్రాత్ 61 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లతో రాణించింది. అలాగే మాడీ డార్కే 43 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, చార్లీ నాట్ 38 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోరుతో రాణించారు. భారత్ బౌలర్లలో మేఘన సింగ్, మణి మిన్ను తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఇండియా-ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో రాఘవి ఆనంద్ సింగ్ 102 బంతుల్లో 82 పరుగులు, 6 ఫోర్లుతో హాఫ్ సెచంరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే తేజల్ హసబ్నిస్ 67 బంతుల్లో 53 పరుగులు, 7 ఫోర్లుతో హాఫ్ సెంచరీ చేసి స్కోరు బోర్డును పెంచింది. అలాగే షిఫ్రా గిరి 35 బంతుల్లో 25 పరుగులతో నాటౌట్‌గా, మణి మణి మిన్ను 44 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపించారు. అయితే శ్వేతా షెహ్రావత్ 2 బంతుల్లో 1 పరుగుకు, ప్రియా పునియా 9 బంతుల్లో 6 పరుగులు, సయాలీ సత్ఘరే 7 బంతుల్లో 9 పరుగులు, మన్నత్ కాశ్యప్ 2 బంతుల్లో 2 పరుగులతో పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. ఆస్ట్రేలియా పేసర్ మాటిలన్ బ్రౌన్ 4 వికెట్లతో భారత్‌ను దెబ్బ తీసింది. ఇక ఇరు జట్లు మధ్య రెండో వన్డే ఈ నెల 16వ తేదీన జరగనుంది. కాగా ఇప్పటికే భారత్‌తో టీ 20 సిరీస్‌ను ఆస్ట్రేలియా-ఎ జట్టు 3-0తో క్లీన్ స్వీప్ చేసింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.